RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | శుక్రవారం 28-02-2025 | www.prabhathasuryudu.com | పేజీలు : 08, | వెల : రూ.4/-

## జాబిల్లి పైకి ప్రైవేట్ కంపెనీ గ్రేస్ డ్రోన్

2లో

# దంచికొట్టనున్న ఎండలు..

- వారంలోనే 40 డిగ్రీలకు చేరనున్న పగటి ఉష్ణోగ్రతలు
- ఈ వేసవిలో సాధారణం కన్నా 5 డిగ్రీలు పెరిగే ప్రమాదం
- 5రోజుల పాటు దంచికొట్టనున్న ఎండలు

హైదరాబాద్: తెలంగాణలో ఇప్పటికే ఎండలు మండుతున్నాయి. చాలా ప్రాంతాల్లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదుకాగా ఇప్పుడు వాతావరణ శాఖ తాజా ప్రకటన చేసింది. 5రోజుల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించింది.ప్రస్తుతం రికార్డవుతున్న టెంపరేచర్ల కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఎండలపై ఇప్పటికే అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేశామని చెప్పింది. హైదరాబాద్‌లోనూ వచ్చే 5 రోజులు ఎండల ప్రభావం తీవ్రంగా ఉంటుందని చెప్పింది. అయితే ఉదయం పూట మాత్రం పొగ మంచు పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఏప్రిల్‌లో టెంపరేచర్లు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఇటీవల 'హీట్ ట్రెండ్స్ ఫర్ హోలీ' పేరిట క్లైమేట్ సెంట్రల్ అనే సంస్థ వెల్లడించింది.కాగా, 21 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా టెంపరేచర్లు రికార్డ్ కాగా, మిగతా జిల్లాల్లో 39 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి.

అత్యధికంగా నల్గొండ జిల్లా బుగ్గబావిగూడ, నిర్మల్ జిల్లాల్లో 41 డిగ్రీల చొప్పున టెంపరేచర్లు రికార్డయ్యాయి. ఈ క్రమంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. ఆదివారం ఏకంగా సగటు ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల సెల్సియస్ దాటినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలకు చేరుకోవడం మరింత ఆందోళన కలిగిస్తున్నది. సిద్దిపేట, ములుగు, వనపర్తి జిల్లాల్లో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని ఆ శాఖ తెలిపింది. గద్వాల, సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, ఖమ్మం జిల్లా మధిర, నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి, ములుగు జిల్లా తాడ్వాయి మండలాల్లో 38.9, భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలో 38.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైనట్టు వెల్లడించింది. మరో ఐదు రోజులపాటు పరిస్థితి ఇలాగే ఉంటుందని, ఒకటి రెండు వారాల్లో సగటు ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకుంటుందని ఆందోళన నెలకొన్నది. ఈసారి వేసవిలో పగలు సగటు ఉష్ణోగ్రతల కన్నా దాదాపు 5 డిగ్రీల మేర అధికంగా నమోదవుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కొన్నేండ్లుగా సగటు ఉష్ణోగ్రతలు క్రమంగా



పెరుగుతున్నట్టు చెప్తున్నారు. నిరుడు ఎండాకాలంలో (మార్చి నుంచి మే వరకు) అత్యధికంగా భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో నమోదైంది. మే 18న 46.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈసారి అం తకు మించి నమోదయ్యే అవకాశం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం నిరుడు మార్చిలో 35.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, ఈసారి 3న 37 డిగ్రీలు దాటడం గమనార్హం. నిరుడు మార్చి 31న అత్యధికంగా నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం లో 42.6 డిగ్రీలు నమోదైంది. ఈసారి మార్చి మొదటి వారంలోనే 40 డిగ్రీలు దాటడం ఆందోళన కలిగిస్తున్నది. జీహెచ్‌ఎంసీలోనూ ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయని అంటున్నారు. 2021 మార్చి 3న 33 డిగ్రీలు ఉండగా, ఈ ఆదివారం 34 డిగ్రీలుగా నమోదైంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళ ఉండే వాతావరణం చల్లగా ఉన్నా కూడా ఉదయం 10 దాటకముందే ఎండలు మండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలలు రాకముందే సూర్య దేవుడు ప్రజలపై మంటలు కురిపిస్తున్నాడు. దీంతో మార్చి నెలనే ఇలా ఉంటే ఇక ఎండాకాలం మొత్తం ఏ విధంగా ఉంటుందో అని వాతావరణ శాఖ, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్చి నెల మొదలైందో లేదో ఉష్ణోగ్రతలు దారుణంగా పెరిగిపోయాయి. తెలంగాణలో సగటు ఉష్ణోగ్రత 39 డిగ్రీల సెల్సియస్ పైనే ఉంటుంది. ఇప్పటికే ఎండల కారణంగా వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు అలర్ట్ ప్రకటిస్తుంది. తాజాగా మరోసారి హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో నేటి నుంచి ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని స్పష్టం చేసింది. నేటి నుంచి వచ్చే 5 రోజుల పాటు ఎండలు(ఉష్ణోగ్రత) గరిష్ట స్థాయికి చేరే అవకాశం ఉందని పేర్కొంది. దక్షిణ దిశ నుంచి రాష్ట్రంలోకి కింది స్థాయి గాలులు వీస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు అవసరం ఉంటే తప్పా ఇంట్లో నుంచి బయటకు రావద్దని హెచ్చరించింది. ఈ 5 రోజుల పాటు 40 డిగ్రీల సెల్సియస్ కు పైగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఇక రాత్రి వేళల్లోను సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. ఎండల తీవ్రత పెరుగుతున్న వేళ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. మధ్యాహ్నం పూట బయటకు వెళ్లకూడదు. ఉదయం 12 లోపు

మిగతా 2లో



## ఐదురోజులైనా సహాయక చర్యలు మొదలు కాలేదు

**- హరీష్ రావు**

హైదరాబాద్: ఎస్ఎల్ బిసి ఘటనపై తెలంగాణ ప్రభుత్వం తీరు బాధాకరమని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి నల్లగొండ జిల్లాలకు చెందిన నాయకులు ఎస్ఎల్ బిసి టన్నెల్ వద్దకు వెళ్ళారని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ టన్నెల్ లో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఘటన జరిగి ఐదురోజులవుతోంది కానీ ఇప్పటి వరకు సహాయక చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వెళు_న్నారని.. ఢిల్లీకి హెలికాప్టర్లలోచక్కర్లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎనిమిది మంది ప్రాణాలు ముఖ్యమా.. ఎన్నికల ప్రచారం ముఖ్యమా? నని సిఎంను హరీష్ రావు ప్రశ్నించారు. మంత్రులు ఇంటర్వ్యూలు ఇవ్వడంలో పోటీ పడుతున్నారని, రేవంత్ కనీసం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అబద్ధాలు మాట్లాడుతాడు కాబట్టి అబద్ధాల రేవంత్ అని ఆరోపించారు. ఎజెన్సీల మధ్య సమన్వయం చేయడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ ఫెయిల్యూర్ కప్పి పుచ్చుకోవడానికే తమపై నిందలు వేస్తున్నారని హరీష్ రావు పేర్కొన్నారు.

## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు: రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మాదాపూర్‌లో హెచ్‌సిఎల్ టెక్ నూతన క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నూతన హెచ్‌సిఎల్ క్యాంపస్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని కొనియాడారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని, 2025వ సంవత్సరంలోనే దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించామని, తెలంగాణ వన ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఐటి, బయోటెక్ సహా తదితర రంగాల్లో హైదరాబాద్ అగ్రగామిగా ఉందని ప్రశంసించారు.




తెలంగాణలో వివిధ ప్రాజెక్టులపై సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో సమావేశమై వివిధ ప్రాజెక్టులపై నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

2001 లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హెటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాల నిర్మాణం తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఆనాటి ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి ప్రభుత్వం ఎమ్మార్ సంస్థకు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో అయిదుగురు కార్యదర్శుల స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్

మిగతా 2లో



## మహాయజ్ఞం పూర్తయింది.. అసౌకర్యం కలిగితే క్షమించండి

- మహా కుంభమేళాపై ప్రధాని మోదీ వ్యాసం..
- దేనికీ పోలిక లేదు : ప్రధాని మోదీ..
- ఊహించిన దానికంటే ఎక్కువ మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు- ప్రధాని
- ఆ చిత్రాలను నేను మర్చిపోలేను

ఒక మహాయజ్ఞం ముగిసింది. 144 ఏళ్లకు ఒకసారి మాత్రమే జరిగే మహాద్భుతాన్ని ఈ తరం చూడగలిగింది. పుణ్యస్నానాలు చేసి తరించింది. ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాతో.. త్రివేణి సంగమం పులకించింది. ఇసుకేస్తే రాలనంత జనం.. ఇసుమంతైనా చోటులేని త్రివేణి సంగమంతో నెలన్నరపాటు.. కన్నుల పండువగా సాగింది. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగిసింది.ఒక మహాయజ్ఞం ముగిసింది. 144 ఏళ్లకు ఒకసారి మాత్రమే జరిగే మహాద్భుతాన్ని ఈ తరం చూడగలిగింది. పుణ్యస్నానాలు చేసి తరించింది. ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాతో.. త్రివేణి సంగమం పులకించింది. ఇసుకేస్తే రాలనంత జనం.. ఇసుమంతైనా చోటులేని త్రివేణి సంగమంతో నెలన్నరపాటు.. కన్నుల పండువగా సాగింది. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగిసింది. ఈ 45 రోజులపాటు.. దారులన్నీ ప్రయాగ్‌రాజ్‌వైపే

మిగతా 2లో

## సిఎం రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రి

**- ఎంఎల్‌సి కవిత**




## బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో..

**- రేవంత్‌కు కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్**



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

శుక్రవారం 28, ఫిబ్రవరి 2025

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు: రేవంత్ రెడ్డి

ప్రతినిధులతో జరిగిన తాజా చర్చల సందర్భంగా ఈ వివరాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రి గారికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీషీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015 లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి గారు  అమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ ఆ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు.

ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలీ రషీద్ అలబ్బర్ గారి నేతృత్వంలో భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్ గారు, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్  ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి గారితో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ గారు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు...

# దంచికొట్టనున్న ఎండలు..

తిరిగి 4 తర్వాత ఏ పనులు ఉన్నా చూసుకోవాలి. అంతేకాదు ఎండలో తిరిగే వారు తప్పక నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్ల వంటివి తీసుకోవాలి. ఇలా చేస్తే శరీరం హైడ్రేటెడ్ గా ఉంటుంది.ఎల్‌నినో పరిస్థితులు ఈ సీజన్‌లో కొనసాగే అవకాశం ఉన్నందున ఈ ఏడాది వేసవి కాలం భారత్‌లో వేడిగా ప్రారంభమయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శుక్రవారం తెలిపింది. ఈశాన్య ద్వీపకల్ప భారతదేశం - తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు ఉత్తర అంతర్గత కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశాలోని అనేక ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు ఉండే రోజులు అంచనా వేయబడ్డాయి.

మార్చిలో దేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది (దీర్ఘకాల సగటు 29.9 మి.మీలో 117 శాతం కంటే ఎక్కువ). వచ్చే 5 రోజులు ఎండలు.. జాగ్రత్త మార్చి నుండి మే మధ్య కాలంలో దేశంలోని చాలా ప్రాంతాలలో భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర విలేకరుల సమావేశంలో తెలిపారు. మార్చిలో ఉత్తర, మధ్య భారతదేశంలో హీట్‌వేవ్ పరిస్థితులు ఆశించబడవని ఆయన చెప్పారు. ఏప్రిల్-మేలో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న ఎల్ నినో పరిస్థితులు, మధ్య పసిఫిక్ మహాసముద్రంలో నీటి ఆవర్తన వేడెక్కడం - వేసవి కాలం వరకు కొనసాగుతుందని, తటస్థ పరిస్థితులు ఆ తర్వాత అభివృద్ధి చెందే అవకాశం ఉందని మోహపాత్ర చెప్పారు. లా నినా పరిస్థితులు ు సాధారణంగా భారతదేశంలో మంచి రుతుపవన వర్షపాతంతో సంబంధం కలిగి ఉంటాయి. రుతుపవన కాలం రెండవ సగం నాటికి ఏర్పడే అవకాశం ఉంది.ప్రపంచవ్యాప్తంగా 1900 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 0.9 డిగ్రీల నుంచి ఒక డిగ్రీ సెల్సియస్ మేర పెరిగినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ వైకే రెడ్డి వెల్లడించారు. యూఎస్ నేషనల్ ఓషియానిక్ అండ్ స్పియరిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యయనం ప్రకారం పదేళ్లకు సగటున పెరుగుతున్న ఉష్ణోగ్రత 0.17 డిగ్రీల సెల్సియస్ నాసా లెక్కల ప్రకారం 1951 నుంచి 1980 మధ్య నమోదైన సగటు ఉష్ణోగ్రతలతో పోలిస్తే 2017లో నమోదైన సగటు ఉష్ణోగ్రత 0.9 డిగ్రీల సెల్సియస్ అధికం.

2019లో మార్చి 30 నాటికి ఎండలు తీవ్రమయ్యాయి. మహబూబాబాద్ జిల్లా గార్లలో 42.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. ఖమ్మంలో సాధారణం కన్నా 3.9 డిగ్రీలు పెరిగి 40.2 డిగ్రీల సెల్సియస్, మెదక్‌లో 3.5 డిగ్రీలు పెరిగి 41.2 డిగ్రీల సెల్సియస్, హైదరాబాద్‌లో 3.3 డిగ్రీలు పెరిగి 40.2 డిగ్రీల సెల్సియస్, నిజామాబాద్‌లో 3 డిగ్రీలు పెరిగి 41.5 డిగ్రీల సెల్సియస్, భద్రాచలంలో 2.9 డిగ్రీలు పెరిగి 41.2 డిగ్రీల సెల్సియస్, మహబూబ్ నగర్‌లో 2.8 డిగ్రీలు పెరిగి 41 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.గత సంవత్సరం 2020లో ఫిబ్రవరిలోనే ఎండ వేడిమి పెరిగింది.

తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఫిబ్రవరిలోనే 36 డిగ్రీలకు పైగా గరిష్ట ఉష్ణోగ్రతల నమోదయ్యాయి. మహబూబ్‌నగర్‌లో 36.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా.. మిగతా ప్రాంతాల్లో 33 నుంచి 34 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పతనమయ్యాయి. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యల్పంగా గిన్నెదారి, ఆసిఫాబాద్‌లలో 8.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతల నమోదైంది.

# బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో..

**ఢిల్లీ:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక తానా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. ఇవాళ (గురువారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు.రేవంత్ రెడ్డి గాలి మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారని.. ఇలాంటి బెదిరింపులకు తాను భయపడనని హెచ్చరించారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు అయినా తాను అడ్డుకున్నట్లు రుజువు చూపించాలని రేవంత్‌రెడ్డికి సవాల్ చేశారు. చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మెట్రోకు సంబంధించి మొన్న ప్రతిపాదనలు పంపారని గుర్తుచేశారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఏమాత్రం అవగాహన లేకుండా దుందుడుకు వైఖరితో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మెట్రో కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదని.. ఆ నెపం తన మీదకు నెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరమని చెప్పారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలని కిషన్ రెడ్డి హితవు పలికారు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మమ్మ ల్ని అడిగి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారా? అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బీ జేపీ ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారా.. ప్రాజెక్టులకు రూపకల్పన చే శారా? రాష్ట్రాలు ఇలా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. లేనిది ఉన్నట్టుగా చెప్పడం అలవాటైందని, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అనేక ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు వివిధ విభాగాలతో మాట్లాడి ఉత్తరాలు రాస్తూ అభివృద్ధి పనులు జరిగేలా చూస్తున్నానని, బెదిరింపు రాజకీయాలు చేస్తే ఎవ రు భయపడేవారు లేరని స్పష్టం చేశారు.


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గురువారం స్పందించారు. రేవంత్ రెడ్డి మాటలను నమ్మేవారు ఎవరూ లేరని, అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని నమ్మి ఇపుడు ఆయన ఎలాంటి గాలి మాటలు మాట్లాడుతారో ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. నేనేం ఆయన, కాంగ్రెస్ పార్టీ దయా దాక్షిణ్యాలతో పార్లమెంట్ లోకి రాలేదు..నేను తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీని. రేవంత్ మాటలకు నేను జవాబుదారీని కాదు. ముఖ్యంగా ఒక్క విషయంలో అయినా ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే నేను ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్టు నిరూపించాలని సవాలు చేస్తున్నానని అన్నారు. చేతకాని ముఖ్యమంత్రి, దమ్ము లేని ముఖ్యమంత్రి, మాటలు చెప్పి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తే ఎలాంటి ఆర్థిక ప్రణాళిక చేస్తారో కూడా ఓ కార్యాచరణ లేదని, మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎలా డబ్బులు తెచుకుంటారో కూడా ఆయనకు ఓ క్లారిటీ లేదన్నారు. ఇటీవలే ప్రాజెక్టును కేంద్రానికి పంపారని, అది అన్ని మినిస్ట్రీలకు సర్క్యులేట్ చేయాల్సి ఉంటుందని, ఏదో ఇలా పంపగానే అలా అయిపోదు.

దానికో సిస్టం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఎలాంటి అవగాహన లేకుండా దుందుడుకుగా మాట్లాడుతున్నారని చెప్పారు. బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్‌కు తాను భయపడే వ్యక్తిని కాదని సీఎం రేవంత్ రెడ్డి పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

మాజీ సీఎం కేసీఆర్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్ అంటూ సీఎం రేవంత్ కామెంట్ చేశారు. కేసీఆర్ కోసమే కిషన్‌రెడ్డి పని చేస్తున్నారని, మెట్రో సహా ఇతర ప్రాజెక్టులను పూర్తి చేస్తే తనకు పేరుస్తుందనే కేంద్ర కేబినెట్‌లో అడ్డుకుంటున్నారని మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. తెలంగాణ కు సీఎం రేవంతా లేకపోతే నేనా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గాలి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్ కు తాను భయపడే వ్యక్తిని కాదని కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రాజెక్టులను అడ్డుకున్నట్లుగా నిరూపించే దమ్ము రేవంత్‌కు ఉందా అని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, కానీ నెపం నాపై నెడుతున్నారని ఆరోపించారు. రేవంత్ సీఎం కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని కిషన్ రెడ్డి అన్నారు.

# జాబిల్లి పైకి ప్రైవేట్ కంపెనీ గ్రేస్ డ్రోన్

కేప్‌కెనవెరాల్ అంతరిక్షరేసులో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయడానికి అమెరికా కీలక చర్యలు చేపడుతోంది. మరోసారి మానవ రహిత జాబిల్లి యాత్ర చేపట్టడానికి సిద్ధమైన నాసా , అంతకంటే ముందు చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ కోసం వరుసగా ప్రయోగాలు చేస్తోంది. తాజాగా చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద దిగేలా ఓ ప్రైవేట్ కంపెనీ చేసిన లూనార్ ల్యాండర్‌ను ప్రయోగించింది. దీని ద్వారా జాబిల్లిపై సూర్య కిరణాలు ఎన్నడూ పడని ఓ బిలం పైకి డ్రోన్‌ను పంపడానికి ప్రణాళిక రూపొందించింది.ఇంట్యూటివ్ మెషీన్స్ సంస్థ అభివృద్ధి చేసిన అథీనా ల్యాండర్‌ను స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్‌తో పంపించింది. నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి దూసుకెళ్లిన ఈ రాకెట్ %ొ% మార్చి 6న ఉపరితలంపై దిగేలా రూపొందించారు. 15 అడుగుల ఎత్తయిన ఈ అథీనా ల్యాండర్ దక్షిణ ధ్రువానికి 100 మైళ్ల దూరంలో ల్యాండ్ అయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ ప్రాంతం జెట్ బ్లాక్ బిలానికి కేవలం 400 మీటర్ల దూరంలోనే ఉంటుంది. చంద్రుడిపై సూర్య కిరణాలు ఎప్పుడూ పడని ప్రాంతంగా జెట్ బ్లాక్ బిలాన్ని



అభివర్ణిస్తుంటారు. ఈ బిలం పైకి గ్రేస్ అనే డ్రోన్‌ను పంపించడమే అథీనా ల్యాండర్ మిషన్ లక్ష్యం.

కంప్యూటర్ ప్రోగ్రామింగ్ దిగ్గజం గ్రేస్ హోపర్ గుర్తుగా ఈ డ్రోన్‌కు ఆయన పేరు పెట్టారు. మూడు అడుగులు ఉండే ఈ డ్రోన్ , జాబిల్లి ఉపరితలంపై మూడు కీలక పరీక్షలు నిర్వహించనుంది. ఇందులో హైడ్రోజన్ ఇంధన థ్రస్టర్లను ఉపయోగించారు. దీంతో డ్రోన్ ఎగురుతుంది. నావిగేషన్ కోసం కెమెరా, లేజర్లను ఏర్పాటు చేశారు. డ్రోన్ ఎగురుతుండగా, దీని లోని పరికరాలు జాబిల్లి ఉపరితలాన్ని అన్వేషిస్తాయి. ఈ ల్యాండర్‌తోపాటు ఫాల్కర్ 9 రాకెట్‌లో లూనార్ ట్రయల్ బ్లేజర్ స్పేస్‌క్రాఫ్ట్‌ను కూడా నాసా చంద్రుడి పైకి పంపించింది. ఇది చంద్రుడి కక్ష్యలో తిరుగుతూ జాబిల్లిపై నీటి జాడను అన్వేషిస్తుందని నాసా వెల్లడించింది. చంద్రుడిపై పరిశోధనల కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. జనవరిలో అమెరికా, జపాన్ కంపెనీలు చంద్రుడి పైకి ల్యాండర్లను పంపాయి. టెక్సాస్ కంపెనీ ఫైర్‌పై ఏరోస్పేస్ మరోవారంలో చంద్రుడిపై అడుగుపెట్టే అవకాశం ఉంది. ప్రైవేట్ సంస్థల ప్రయోగాలకు నాసా మద్దతు అందిస్తోంది. చంద్రుడిపై ల్యాండర్‌ను పంపే విషయంలో గతంలో చేసిన పొరపాట్లు ఈ సారి జరగకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటివరకు రష్యా, చైనా, అమెరికా, చైనా, భారత్, జపాన్ దేశాలు చంద్రునిపై అడుగుపెట్టాయి.

# దాల్చిన చెక్క నీళ్లను మహిళలు రోజూ తాగాలి.. ఎందుకో తెలుసా..?

దాల్చిన చెక్కను మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. ఎక్కువగా మసాలా వంటలను చేసినప్పుడు దాల్చిన చెక్కను కూడా ఉపయోగిస్తుంటారు. దాల్చిన చెక్కను వేస్తే వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. దాల్చిన చెక్కను మనం ఎంతో కాలం నుంచే మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. అయితే ఆయుర్వేద ప్రకారం దాల్చిన చెక్క అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దాల్చిన చెక్కను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. అయితే మహిళలకు ఇది ఎంతో మేలు చేస్తుందని వైద్యులు అంటున్నారు. దాల్చిన చెక్కను తీసుకోవడం వల్ల స్త్రీలకు ఎంతగానో మేలు జరుగుతుందని అంటున్నారు. దాల్చిన చెక్క పొడిని రోజూ మీరు తినే ఆహారాలపై చల్లి తినవచ్చు. లేదా దాల్చిన చెక్క వేసి మరిగించిన నీళ్లను కూడా తాగవచ్చు. దీంతో స్త్రీలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



**పీరియడ్స్..** ప్రస్తుతం చాలా మంది మహిళలు పీరియడ్స్ సరిగ్గా రాక అవస్థలు పడుతున్నారు. అయితే దాల్చిన చెక్క నీళ్లను తాగడం వల్ల ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. దాల్చిన చెక్క నీళ్లను తాగుతుంటే హార్మోన్లు బ్యాలెన్స్ అవుతాయి. గర్భాశయానికి రక్త ప్రసరణ పెరుగుతుంది. దీంతో పీరియడ్స్ సరిగ్గా వస్తాయి. అలాగే పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పీసీవోఎస్) అనే సమస్యతో ప్రస్తుతం చాలా మంది స్త్రీలు బాధపడుతున్నారు. అలాంటి వారు దాల్చిన చెక్క నీళ్లను తాగితే చక్కని పరిష్కారం లభిస్తుంది. ఈ నీళ్లను సేవించడం వల్ల పీసీవోఎస్ సమస్యకు చెక్ పెట్టవచ్చు. అండాశయంలో ఏర్పడే నీటి బుడగలు తొలగిపోతాయి. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..** దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. మహిళలు గర్భంతో ఉన్నప్పుడు డయాబెటిస్ బారిన పడుతుంటారు. షుగర్ లెవల్స్ పెరిగిపోతాయి. అయితే డాక్టర్ సూచన మేరకు దాల్చిన చెక్క నీళ్లను తాగితే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అలాగే అతి మూత్ర వ్యాధి నుంచి కూడా బయట పడవచ్చు. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దాల్చిన చెక్కలో సినామాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

**హార్ట్ ఎటాక్ రాదు..** ప్రస్తుత తరుణంలో స్త్రీలకు సైతం గుండె జబ్బులు అధికంగా వస్తున్నాయి. ఇందుకు కారణం కొలెస్ట్రాల్ అధికంగా పేరుకుపోవడమే అని నిపుణులు చెబుతున్నారు. మహిళలు చాలా వరకు ఇంటి పట్టునే ఉంటారు. ఎలాంటి శారీరక శ్రమ ఉండదు. కనుక వారిలో కొవ్వు అధికంగా చేరుతుంది. దీంతో రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ చేరి అది హార్ట్ ఎటాక్‌కు దారి తీస్తుంది. అయితే స్త్రీలు దాల్చిన చెక్క నీళ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీని వల్ల రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇలా మహిళలకు దాల్చిన చెక్క నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. కనుక రోజూ వాటిని తాగడం మరిచిపోకండి.

# సిఎం రేవంత్ రెడ్డి ఆర్‌ఎస్‌ఎస్ ముఖ్యమంత్రి: ఎంఎల్‌సి కవిత

**హైదరాబాద్:** సిఎం రేవంత్ రెడ్డి ఆర్‌ఎస్‌ఎస్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆయన ప్రధాని నరేంద్ర మోదీ డైరెక్షన్‌లో పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రతీ విషయంలో బిజెపితో సిఎం రేవంత్ రెడ్డి కలిసి పనిచేస్తున్నారని, ప్రధాని మోదీని సిఎం కలిసిన తర్వాత బిజెపి, కాంగ్రెస్ మధ్య దోస్తీ బట్టబయలైందని వెల్లడించారు. బిజెపి నాయకులే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దగ్గరుండి కాపాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాము ప్రజల్లో ఎండగట్టగానే బిజెపి నాయకులు తమను విమర్శిస్తున్నారని, దీన్ని బట్టి ఆ రెండు జాతీయ పార్టీలు కలిసి పనిచేస్తున్నట్లు తేటతెల్లమవుతోందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి మధ్య భాగస్వామ్యం ఉందని, అందులో భాగంగానే లేనిపోని విషయాలను తెచ్చి ఆ రెండు పార్టీల నాయకులు బిఆర్‌ఎస్ పార్టీకి అంటగడుతున్నారని మండిపడ్డారు. 'తెలంగాణ భవన్‌లో గురువారం నాడు బిఆర్‌ఎస్ నేతలతో కలిసి ఎంఎల్‌సి కవిత మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ, న్యాయవాది సంజీవ రెడ్డి కోర్టులో వాదిస్తూ అందరి ముందే ఆరు నెలల క్రితమే గుండె పోటుతో మరణించారని, భూపాలపల్లిలో భూతగాదాల వల్లనే హత్య జరిగినట్లు జిల్లా ఎస్‌పి చెప్పారని, దుబాయ్‌లో ఒక వ్యక్తి నిద్రలోనే చనిపోయారని పత్రికల్లోనే వచ్చిందని, మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధం లేని ఈ సంఘటనలను బిఆర్‌ఎస్ పార్టీకి ఎందుకు అంటగడుతున్నట్లు..? అని నిలదీశారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న డ్రామా ఇది అని మండిపడ్డారు.

# మహాయజ్ఞం పూర్తయింది.. అసౌకర్యం కలిగితే క్షమించండి

అన్నట్లు సాగింది మహాకుంభమేళా.. చిన్న, పెద్ద తేడా లేకుండా.. కోట్ల మంది ప్రజలు ప్రయాగ్‌రాజ్ బాట పట్టారు. 45రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాలో 66 కోట్ల మందికి పైగా హాజరయ్యారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేశారు. చివరిరోజైన మహాశివరాత్రి నాడు.. 2కోట్ల మంది భక్తులు కుంభమేళాకు హాజరయ్యారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని మోదీ సైతం కుంభమేళాకు హాజరయ్యారు. అనేక రాష్ట్రాల సీఎంలు, సినీతారలు కుంభమేళాలో పాల్గొని.. పవిత్ర స్నానాలు ఆచరించారు. నేపాల్, భూటాన్, అమెరికా, ఇంగ్లాండ్, జపాన్ సహా అనేక దేశాల నుంచి ప్రజలు కుంభమేళాకు తరలివచ్చి సంగమంలో పవిత్ర స్నానాలు చేశారు.

కాగా.. 13 అఖాడాలు మూడు ప్రధాన పండుగలైన మకర సంక్రాంతి, మౌని అమావాస్య, బసంత్ పంచమి నాడు అమృత స్నానాలు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకను విజయవంతంగా నిర్వహించింది యూపీ సర్కార్. మౌని అమావాస్య రోజు తొక్కిసలాట మినహా.. మిగతా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా యూపీ సర్కార్ అద్భుతమైన ఏర్పాట్లు చేసింది. ప్రపంచంలోని హిందువుల జనాభాలో సగం మందికి పైగా కుంభమేళాకు వచ్చారు. ప్రయాగ్‌రాజ్‌లో ఇంకా పవిత్ర స్నానాలు కొనసాగుతున్నాయి..

కాగా.. ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజులపాటు జరిగిన మహా కుంభమేళా గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బ్లాగులో ఓ కథనాన్ని రాశారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి దేశవాసులు చేసిన కృషికి ముగ్ధులయ్యానని.. దీనికోసం సోమనాథ్‌ను సందర్శించి ప్రతి భారతీయుడి కోసం ప్రార్థిస్తానని ప్రధాని మోదీ చెప్పారు.. ఐక్యత అనే గొప్ప యజ్ఞం పూర్తయిందని.. కుంభమేళా యాత్ర సమయంలో భక్తులకు ఏదైనా అసౌకర్యం కలిగితే దానికి క్షమాపణలు చెబుతున్నానని మోదీ పేర్కొన్నారు.. ఇంకా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నట్లు ప్రధాని మోదీ బ్లాగ్ లో రాశారు..

మహా కుంభమేళా ముగింపు గురించి ప్రధాని మోదీ రాస్తూ.. ఈ ఐక్యతా మహా కుంభమేళా యుగ మార్పునకు సంకేతం అని రాశారు. మహా కుంభమేళా ముగిసిందని.. ఐక్యత అనే మహా యజ్ఞం పూర్తయిందన్నారు.. ఒక జాతి చైతన్యం మేల్కొన్నప్పుడు, శతాబ్దాల బానిసత్వ మనస్తత్వం.. అన్ని సంకెళ్లను అది విచ్ఛిన్నం చేసి, కొత్త చైతన్యంతో గాలిని పీల్చుకోవడం ప్రారంభిస్తుందన్నారు. జనవరి 13 నుండి ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఐక్యతా మహా కుంభ్‌లో మనం చూస్తే.. ఇలాంటి దృశ్యమే కనిపిస్తుందన్నారు.జనవరి 22, 2024న అయోధ్యలోని రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో, దేవుని పట్ల భక్తి ద్వారా దేశభక్తి గురించి తాను మాట్లాడానని ప్రధానమంత్రి రాశారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో, అన్ని దేవుళ్లు, దేవతలు కదిలివచ్చినట్లుంది.. సాధువులు, మహాత్ములు సమావేశమయ్యారు.. పిల్లలు.. వృద్ధులు, మహిళలు, యువకులు తరలివచ్చారు.. "దేశం చైతన్యాన్ని మనం చూశాము. ఈ మహా కుంభమే ఐక్యతకు ప్రతీక.. ఈ ఒక్క పండుగ ద్వారా 140 కోట్ల మంది దేశవాసుల విశ్వాసం ఒకేసారి కలిసి వచ్చింది. అది చాలా కష్టం! మహా కుంభమేళా పూర్తయిన తర్వాత నా మనసులోకి వచ్చిన ఆలోచనలను నేను వ్రాయడానికి ప్రయత్నించాను." అంటూ ప్రధాని మోదీ రాశారు.

తీర్థరాజ్ ప్రయాగ ప్రాంతంలో, శ్రీ రాముడు, నిషాదరాజ్ కలిసిన ఐక్యత, సామరస్యం, ప్రేమకు నెలవైన పవిత్ర ప్రాంతమైన శృంగవేరపూర్ కూడా ఉందని మోదీ రాశారు. వారి సమావేశం ఆ సంఘటన మన చరిత్రలో భక్తి - సామరస్యాల సంగమం లాంటిది. ఈ పుణ్యక్షేత్రమైన ప్రయాగ్‌రాజ్ నేటికీ మనకు ఐక్యత  సామరస్యం ప్రేరణను ఇస్తుంది.

గత 45 రోజులుగా, ప్రతిరోజూ, దేశంలోని ప్రతి మూల నుండి లక్షలాది మంది సంగం తీరం వైపు ఎలా కదులుతున్నారో నేను చూశానని ప్రధాని మోదీ రాశారు.

సంగంలో స్నానం చేస్తున్న అనుభూతి పెరుగుతూనే ఉంది. ప్రతి భక్తుడు ఒకే ఒక్క విషయం గురించి ఆలోచిస్తున్నాడు %-% గంగా, యమున, సరస్వతి సంగమంలో స్నానం చేయడం ప్రతి భక్తుడిలో ఉత్సాహాన్ని, శక్తిని, విశ్వాసాన్ని నింపుతోంది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఈ మహా కుంభమేళా ఆధునిక యుగంలోని నిర్వహణ నిపుణులకు, ప్రణాళిక.. విధాన నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది.ఈ రోజు మొత్తం ప్రపంచంలో ఇంత పెద్ద సంఘటనకు పోలిక లేదని.. ఇలాంటిది మరొక ఉదాహరణ లేదని ప్రధాని మోదీ రాశారు. త్రివేణి సంగమం వద్ద నది ఒడ్డున ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఎలా గుమిగూడారో చూసి ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోతోంది.

ఈ కోట్లాది మందికి అధికారిక ఆహ్వానం లేదు..

లేదా వారు ఏ సమయంలో చేరుకోవాలో ముందస్తు సమాచారం కూడా లేదు. కాబట్టి ప్రజలు మహా కుంభమేళాకు బయలుదేరారు%ొ% పవిత్ర సంగమంలో స్నానం చేసి ఆశీర్వదించబడ్డారు.%ఆ చిత్రాలను నేను మర్చిపోలేను అని ప్రధానమంత్రి అన్నారు.. స్నానం తర్వాత అపారమైన ఆనందం, సంతృప్తితో నిండిన ఆ ముఖాలను నేను మర్చిపోలేను. స్త్రీలు అయినా, వృద్ధులైనా, వికలాంగులైనా, అందరూ సంగం చేరుకోవడానికి తమకు చేతనైనదంతా చేశారు. నేటి యువ తరం భారతదేశంలోని ప్రయాగ్‌రాజ్‌కు ఇంత పెద్ద సంఖ్యలో చేరుకోవడం చూసి నాకు చాలా సంతోషంగా ఉంది.

ఈ మహా కుంభమేళాలో పాల్గొనడానికి భారతదేశ యువత ముందుకు రావడం చాలా పెద్ద సందేశాన్ని ఇస్తుంది. భారతదేశంలోని యువతరం మన సంప్రదాయాలు, సంస్కృతిని మోసేవారనే నమ్మకాన్ని ఇది బలపరుస్తుంది.. దానిని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను అర్థం చేసుకుంటుంది.. దాని పట్ల దృఢ సంకల్పం, అంకితభావంతో ఉంది.

ఈ మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ చేరుకున్న వారి సంఖ్య ఖచ్చితంగా కొత్త రికార్డు సృష్టించిందని, అయితే ఈ మహా కుంభమేళాలో ప్రయాగ్‌రాజ్‌కు చేరుకోలేని వారు కూడా ఈ కార్యక్రమానికి భావోద్వేగపరంగా అనుసంధానించబడ్డారని మోదీ రాశారు. కుంభమేళా నుండి తిరిగి వచ్చేటప్పుడు త్రివేణి తీర్థ నీటిని తీసుకెళ్లిన వారికి, ఆ నీటి చుక్కలు లక్షలాది మంది భక్తులకు కుంభ స్నానం చేసినంత పుణ్యాన్ని ఇచ్చాయి. కుంభమేళా నుండి తిరిగి వచ్చిన తర్వాత గ్రామాల్లో చాలా మందిని స్వాగతించిన విధానం, మొత్తం సమాజం వారి పట్ల గౌరవంగా తల వంచి నమస్కరించిన విధానం మరపురానిది. ఇది గత కొన్ని దశాబ్దాలలో ఇంతకు ముందెన్నడూ జరగని విషయం. ఇది రాబోయే అనేక శతాబ్దాలకు పునాది వేసిన విషయం..

ప్రయాగ్‌రాజ్‌లో, ఊహించిన దానికంటే చాలా ఎక్కువ సంఖ్యలో భక్తులు అక్కడికి చేరుకున్నారు. దీనికి ఒక కారణం ఏమిటంటే, పరిపాలన కూడా గత కుంభ్ ల అనుభవాల ఆధారంగా ఈ అంచనాను రూపొందించింది.. కానీ, అమెరికా జనాభాలో దాదాపు రెట్టింపు మంది ఈ ఐక్యతతో కూడిన కుంభ్ లో పాల్గొని స్నానం చేశారు. ఆధ్యాత్మిక రంగంలో పరిశోధన చేస్తున్న వ్యక్తులు కోట్లాది మంది భారతీయుల ఉత్సాహాన్ని అధ్యయనం చేస్తే, భారతదేశం తన వారసత్వానికి గర్వంగా ఉందని, ఇప్పుడు కొత్త శక్తితో ముందుకు సాగుతుందని వారు గ్రహిస్తారు. భారతదేశానికి కొత్త భవిష్యత్తును లిఖించబోయే ఈ యుగంలో మార్పు.. శబ్దం ఇదే అని నేను నమ్ముతున్నాను.. అంటూ ప్రధాని మోదీ రాశారు..

## ఎడిటోరియల్

# యుద్ధాలు విధ్వంసానికి ప్రతిరూపాలు

మధ్యప్రాచ్యంలో జరుగుతున్న సంఘటనలు మారణహోమానికి దారితీస్తున్నాయి. ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య గాజా విషయంలో సాగుతున్న సుదీర్ఘ పోరాటం, సిరియా సంక్షోభం, అంతర్యుద్ధం, ఇజ్రాయెల్ ఇరాన్‌ల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం శాంతి కాముకులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఇరాన్, ఇరాక్, ఇజ్రాయిల్, జోర్డాన్, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, లెబనాన్, సైప్రస్ తదితర దేశాలున్నాయి గాజా స్ట్రిప్, వెస్ట్‌బ్యాంక్‌లు ఇజ్రాయెల్ ఆక్రమిత పాలస్తీనా భూభాగాలు. వీటిపై యాసర్ అరాఫత్ వంటి యోధులు ఇజ్రాయెల్‌పై పోరాడి విఫలమైన సంగతి తెలిసిందే. అప్పట్లో భారత దేశం పాలస్తీనాకు వెన్నుదన్నుగా నిలిచింది. మారిన పరిస్థితుల నేపథ్యంలో భారత్ ప్రస్తుతం ఇజ్రాయెల్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నది. మధ్య ప్రాచ్యంలో సుమారు 371 మిలియన్ల జనాభా ఉంది. ఇందులో సుమారు 95% పైగా ముస్లిం జనాభా ఉంది.మధ్యప్రాచ్యంలో దాదాపు 90% ఇస్లాం మతాధిక్యత గల ప్రజలున్నారు. ఇన్ని దేశాల మధ్యలో గల ఇజ్రాయెల్ ఒక చిన్నదేశం. ఇది యూదుల దేశం. అయినా ఆయుధ సంపత్తిలోను, ఆర్థిక సంపత్తిలోను, సాంకేతికంగాను ఇజ్రాయెల్ అత్యంత శక్తివంతమైన దేశం. మధ్యప్రాచ్య దేశాలు చము రు సంపదలతో తులతూగుతున్నాయి. ముస్లిం దేశాలకు అమెరికాకు బద్ధవైరం కొనసాగుతున్న నేపథ్యంలో ముస్లిం వ్యతిరేక ఇజ్రాయెల్‌ను అడ్డం పెట్టుకుని లబ్ధి పొందాలనే అమెరికా ఆశ అక్కడ అప్పుడప్పుడూ ఉద్రిక్తతలకు దారితీస్తున్నది. అమెరికా అన్ని విషయాల్లోను ఇజ్రాయెల్‌కు అండగా నిలుస్తున్నది.ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత జరిగిందిదే.ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య ప్రస్తుతం తీవ్రమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.పెద్దన్నలా వ్యవహరించవలసిన అమెరికా ఇరుదేశాల మధ్య రగులుతున్న సమస్యకు ఆజ్యం పోస్తున్నది. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇప్పటికే గాజాలో జరిగిన మారణహోమంలో పలువురు పాలస్తినీయులు మరణించిన విషయం విదితమే. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులకు తెగబడిన నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నది.ఇరాన్ ఇజ్రాయెల్‌పై డ్రోన్లతో దాడి చేసిందని, అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ ఇరాన్ పై క్షిపణి దాడులు జరిపిందని వార్తలు వెలువడుతున్నాయి. ఇప్పటికే రష్యా ఉక్రెయిన్‌ల మధ్య గత రెండు సంవత్సరాలకు పైగా కొనసాగుతున్న యుద్ధం అమెరికా దన్నుతో రావణకాష్ఠంలా కొనసాగుతూనే ఉంది. అయితే ఆ ఇరుదేశాలు అణ్వాయుధాలను ప్రయోగించకపోవడం ప్రపంచానికి కొంత ఉపశమనంగానే భావించాలి. అయితే రష్యాఉక్రెయిన్ల మధ్య యుద్ధం వలన ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు ఆర్థికంగా చితికిపోయాయి. పాక్ అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నది. టూరిజంపై ఆధారపడిన శ్రీలంక నాటి పాలకుల చర్యలతో అంతకు ముందే ఆర్థికంగా ఛిన్నాభిన్నమైపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌ఇరాన్‌ల మధ్య రగిలిన కార్చిచ్చు వల్ల ఎన్ని దేశాలు ఆర్థికంగా కుంగిపోతాయో ఇప్పుడే ఊహించలేము. అయితే ఈ దేశాల మధ్య సంధి కుదిరే మార్గాన్ని అన్వేషించడంలో ఐక్యరాజ్య సమితి విఫలం కావడం విడ్డూరం.భారత్ లాంటి విదేశాంగ విధానాన్ని అనుసరించడమే అన్ని దేశాలకు శరణ్యమని వర్తమాన ప్రపంచ చరిత్ర నిరూపిస్తున్నది. భారత్ కూడా ఇతర దేశాల వలన, పొరుగు దేశాల వలన సుదీర్ఘ కాలం నుండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. అయితే మన దేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానం మన సార్వభౌమత్వాన్ని కాపాడుతున్నదనే చెప్పాలి. భారత దేశానికి, ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసముంది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్‌కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది. అదే సందర్భంలో భారత దేశ శాంతి వచనాలు పరాయి పాలకులు అసమర్థతగా భావించారు. అయితే క్రమేపీ భారత్ కూడా ఈ వాస్తవాన్ని గ్రహించి దూకుడుగా ముందుకు సాగతున్నది. చైనాపై దలైలామా పోరాటం చేయడం, విఫలం కావడం శరణార్థిగా దలైలామా భారత్‌కు రావడం చైనాకు నచ్చడం లేదు. టిబెట్‌తో పాటు అరుణాచల్‌ప్రదేశ్ కూడా తమదేనంటూ చైనా ఆరోపించడాన్ని భారత్ ఎప్పటికప్పుడు తిప్పికొడుతూనే ఉంది.ఒకప్పుడు టిబెట్ స్వతంత్ర రాజ్యం. తర్వాత చైనా ఆధ్వర్వంలోని స్వయం ప్రతిపత్తిగల ప్రాంతంగా మారింది. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబన్ల మాదిరిగా చైనా కూడా బౌద్ధరామాలను ధ్వంసం చేసింది. భారత దేశానికి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఇతర దేశాల వల్ల పీడించబడ్డ వారికి ఆశ్రయం కల్పించిన నేపథ్యం ఉంది. బంగ్లాదేశ్ విమోచనలో కీలక భూమిక పోషించడంలోను, టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ఆశ్రయం కల్పించడంలోను, అప్పటి పాలస్తీనా నాయకుడు దివంగత యాసర్ అరాఫత్‌కు మద్దతు ఇవ్వడంలోను, ఎల్‌టిటిఇ దాడుల నుండి శ్రీలంకను కాపాడంలోను భారత దేశం పోషించిన పాత్ర శ్లాఘనీయం. మన దేశ ప్రయోజనాలను సైతం ప్రక్కనబెట్టి బలహీన దేశాల పట్ల భారత దేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం. భారత దేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ మొదటగా తాను ఏ దేశంపైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోనని భారత్ స్వీయ నియంత్రణ విధించుకుంది.సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అడుగడుగునా భారత్ భద్రత కు ముప్పుగా మారిన పాకిస్తాన్‌తో ఎన్నో శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది. పాక్ పాలకులు అన్ని ఒప్పందాలను కాలరాస్తూ భారత్‌ను ఇబ్బందులకు గురి చేశారు. పంజాబ్, కశ్మీర్‌లలో పాక్ దురాగతాలను చరిత్ర మరవదు. కశ్మీర్ యువతను రెచ్చగొట్టి భారత్‌పై విద్వేషాలను రగిలించడం, జిహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారు చేసి ప్రజల ధన, మాన, ప్రాణాలతో చెలగాటమాడిన పాక్‌కు భారత ప్రభుత్వం సరైన గుణపాఠాలే నేర్పింది. ఉగ్రవాదుల కారణంగా జమ్ముకశ్మీర్ ఇప్పటికీ అభివృద్ధికి దూరంగా నెట్టబడింది. ఈ పరిస్థితుల దృష్ట్యా క్లిష్టతరమైనా కశ్మీర్ ప్రజలను ఇతర భారత ప్రజలతో సమానంగా జనజీవన స్రవంతిలో కలపాలనే ఆకాంక్షతో, అభివృద్ధి పథంలోకి కశ్మీర్ యువతను మళ్ళించాలనే ధ్యేయంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నది. మన భూభాగాలను మనం కాపాడుకోవడానికి, ఉగ్రవాద పీడిత ప్రాంతాల ప్రజలకు శాంతి సుస్థిరతలతో కూడిన అభివృద్ధిని అందించడానికి జమ్ముకశ్మీర్ విషయంలో కేంద్రం అనుసరించిన విధానం సరియైనదే.ఏదిఏమైనప్పటికీ భారత్‌తో పాక్ శత్రుత్వం కొనసాగించడం, చైనాతో దాయాది దేశం గాఢమైన స్నేహం పాము పడగ నీడలో సేదతీరడం లాంటిది. భారత్ తో శత్రుత్వం పెట్టుకుని దశాబ్దాల తరబడి భారత్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ చైనాతో అంటకాగడం వలన పాక్‌కు ఒనగూడిన ప్రయోజనం శూన్యం. తన దేశ ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చలేని దుస్థితిలో పాకిస్తాన్ ఆర్థిక సాయం కోసం ప్రపంచం ముందు సాగిలపడింది. భారత్ కు సరిహద్దునున్న పాక్, చైనాలు అణ్వస్త్ర సామర్థ్యం కలిగి ఉన్నాయి.పాక్ తాను నాశనమైనప్పటికీ భారత్‌ను నాశనం చేయడానికి చైనాతో చేతులు కలిపింది. పాక్, చైనాకు ఒక సామంత రాజ్యంగా మారింది.

# ‘ఓటు’ శక్తివంతమైన ఆయుధం






మనకు ఎన్నికల వ్యవస్థ ఉంది. ప్రజాస్వామ్య దేశాల చరిత్రలో ఎన్నికలు ప్రాముఖ్యత గల ఘట్టం. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. అది స్వేచ్ఛ, సమానత్వం, న్యాయాలను సాధించే ఏకైక ప్రభుత్వ రూపం కాబట్టి చాలా విలువైనది. ఇవన్నీ మంచి సమాజానికి చాలా ముఖ్యం. ప్రజలను, ఒక వ్యక్తి నిరంకుశత్వం కంటే కూడా రాజ్యాంగమే పాలి స్తుంది. పౌరులుగా, మానవులుగా మన హోదాను ప్రాథమిక హక్కులు రక్షిస్తాయి. పౌరుల మినహా యింపు, వారిపై విధించే నేరపూరిత చర్యలకు ఎన్నుకోబడిన నాయకులే బాధ్యత వహించాలి. ఈ నేపథ్యం ఉన్న ఎన్నికల మార్కెట్లో పార్టీలు ఓట్ల కోసం పోటీ పడుతున్నాయి. సంక్లిష్టమైన 2024 ఎన్నికల షెడ్యూల్‌లో ఇప్పటికే మనలో కొందరు ఓటు వినియోగించుకోగా, కొందరు ఇంకా వినియోగించుకోవాల్సి ఉంది. సమ న్యాయ పాలన, క్రమబద్ధీకరించే స్వతంత్ర సంస్థలు, పౌరహక్కులు, బలహీన వర్గాల సంరక్షణ (ముఖ్యంగా మైనార్టీలు), పార్లమెంట్‌కు బాధ్యత వహించే కార్యనిర్వాహక వర్గం, అప్రమత్తంగా ఉండే మీడియా, పౌర సమాజం లాంటి ప్రజాస్వామిక మూల స్తంభాలు కూల్చివేయబడిన సమాజంలో మనం మన ఓటు హక్కును వినియోగిస్తున్నాం. తోటి పౌరులను మత ప్రాతిపదికన నిరంతరం లక్ష్యంగా చేసుకున్న సమాజంలో మనం ఓటును వినియోగిస్తున్నాం. ప్రజాస్వామ్యం అనే ధనిక ప్రపంచం ఏమీ లేనిదిగా బహిరంగమైంది. ఇప్పుడు మనకు కేవలం ఓటు హక్కు మాత్రమే ఉంది. రాజకీయ ప్రసంగాల్లో, ఆచరణల్లో నీచత్వాన్ని ప్రవేశపెట్టిన పార్టీని ఓడించడానికి మనం ఉపయోగించే ఓటు ఒక శక్తివంతమైన ఆయుధం. పున:పంపిణీ గురించి, రాజకీయాల్లో అట్టడుగున ఉన్న భారతీయులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం గురించి మాట్లాడే పార్టీకి ఓటు వేసే అవకాశం మనకు ఉంది.

బిజెపి మ్యానిఫెస్టో దేనికి సంబంధించింది అనేది స్పష్టంగా లేదు. ఎందుకంటే, ఆ పార్టీ మోడీ పేరుతో హామీలకు, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను నిందించే రాజకీయ ప్రసంగాలకు మాత్రమే పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో, సుదీర్ఘకాలంగా స్త్రీవాదులు డిమాండ్ చేస్తున్నట్లు గృహిణులకు అలవెన్సులు ప్రకటించారు. ప్రభుత్వ సంస్థల్లో, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల్లోకి ప్రవేశించే యువకులకు స్టైఫెండ్‌తో కూడిన శిక్షణ ఇస్తామని, ప్రభుత్వ రంగంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, మహిళలకు, కార్మికులకు, రైతులకు, వ్యాపారంలో, ప్రభుత్వ ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో అట్టడుగున వున్న వారికి సంవత్సరానికి లక్ష రూపాయల గ్రాంట్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసింది. కాని మన తోటి పౌరులు జీవించడానికి విలువైన జీవితాన్ని అందించే విషయంలో రాజకీయ చైతన్యం గల ప్రజలుగా మనం ఎందుకు మాట్లాడలేకపోతున్నాం?


ఉదాహరణకు పేదరికాన్ని తీసుకుంటే, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా వివరాలు ప్రభుత్వం విడుదల చేయనప్పటికీ, దారిద్ర్య రేఖ అంటే ఏమిటో మనకు చెప్పనప్పటికీ, పేదలు, ధనవంతులు, కానటువంటి మనం పూరి గుడిసెలు దాటి వెళ్ళేటప్పుడు అది మన రోజువారీ జీవితాల వెంట వస్తూనే ఉంటుంది. మండు వేసవిలో, ఎముకలు కొరికే చలిలో, వర్షాకాలంలో, తుఫాన్ సమయంలో మన దేశ రాజధాని వీధుల్లో ప్రజలు నిద్రించడం మనం చూస్తాం. ట్రాఫిక్ లైట్ల దగ్గర వికలాంగులు, చంటి పిల్లల్ని భుజాన వేసుకొన్న మహిళలు, చిన్న పిల్లలు బిచ్చమెత్తుకుంటూ మన చుట్టూ చేరతారు. చాలామంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారని చెప్పే నాయకుల మాటలు విశ్వసించే సంశయవాదులకు ఇదే తగిన రుజువు. ఎనభై మూడు కోట్ల మంది భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ గురించి ప్రధానమంత్రి మాట్లాడతారు. కానీ తినడానికి తిండిని సంపాదించుకోలేని స్థితిలో ఉన్నవారు కూడా ఈ ప్రజలే. పేదరికానికి ఇంతకన్నా పెద్ద రుజువు అవసరమా?

అయితే పేదరికం గురించి సంగ్రహంగా మాట్లాడడానికి ఇది సరిపోదు. పేదరికానికి, అనారోగ్యానికి ఆర్థిక క్రమమే కారణమైతే పేదలపై విధించిన తప్పిదాలను సరిచెయ్యడానికి మనం బాధ్యత వహించాలి. నేను కారు నడుపుతూ, ఎలాంటి హెచ్చరికలు లేకుండా అకస్మాత్తుగా రద్దీగా ఉండే రోడ్డుపై కారును నిలిపివేస్తే, నా వెనుక ఉన్న కార్లకు జరిగే నష్టానికి నేనే బాధ్యత వహించాలి. ఒకవేళ ట్రాఫిక్ లైట్ల దగ్గర స్థిరంగా నిల్చొని ఉన్న నా కారుపై, ఎవరైనా తమ కారుతో దూసుకొని వస్తే నాకు జరిగే నష్టానికి ఆ కారు నడిపే వ్యక్తి బాధ్యత వహించాలి. మన సమాజం చరిత్ర అంచులకు నెట్టి వేసిన వారికి, సామాజిక వివక్షతకు గురైన వారికి, మంచి జీవితాన్ని ప్రసాదించే వనరులు నిరాకరించబడిన వారికి, ఓటుకు భిన్నమైన రీతిలో గొంతెత్తి చాటే హక్కును కోల్పోయిన వారికి మనం రుణపడి ఉండాలి. చరిత్ర నుండి ప్రయోజనాలు పొందిన వారు, నష్టపోయిన వారికి రుణపడి ఉండాలి. ఇది, మంచి సమాజానికి ఉండే ప్రాథమిక నిబంధన. పేదరికాన్ని సృష్టించి, పున: సృష్టించిన సమాజంలో మనం భాగంగా ఉన్నాం కాబట్టి మనం తోటి పౌరులకు రుణపడి ఉండాలి. పేదలకు విధించ బడిన తప్పిదాలను సవరించాలి. పెరుగుతున్న ఆదాయాలకు అనుగుణంగా పౌరులు చెల్లించే ప్రగతిశీల పన్నుల విధానాన్ని సంపన్నులు అంగీకరించాలి. మానవ జీవన ప్రమాణాలకు దిగువన జీవిస్తున్న మన సొంత ప్రజలకు కనీసంగా మనం రుణపడి ఉండాలి. ప్రభుత్వం ఈ పన్నులను తమ స్వంత విజయాలను ప్రచారం చేసుకోవడం కోసం కాక ప్రజా సంక్షేమం కోసం వినియోగిస్తుంది.

నియంతలు ఉచిత రేషన్లను తమ వ్యక్తిగత సంచుల్లో ఇవ్వడానికి, పౌరుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు వెయ్యడానికి కూడా సిద్ధపడి ఉన్నారు కాబట్టి, డబ్బు మంజూరు చేసే విధానం కచ్చితంగా సామాజిక ప్రజాస్వామ్యం ఏర్పాటుకు దోహదం చెయ్యదు. తరువాత, పని చేసే సాధారణ హక్కుకు చాలా ప్రాధాన్యత ఉంది. కారల్ మార్క్స్ చెప్పినట్లు శ్రమ, మనిషి యొక్క స్వీయ వ్యక్తీకరణ. అందుకే పని చేసే హక్కును చట్టం చెయ్యాల్సిన అవసరం ఉంది. ఇది ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఉన్న సామాజిక ప్రజాస్వామ్య రాజ్య లక్షణం. కొన్ని నిధులను మంజూరు చేయడం వల్ల మాత్రమే అసమానతలను అధిగమించలేం. దానికి ఒకవైపు ప్రగతిశీల పన్నుల విధానం అవసరం కాగా, అది ప్రతి పౌరునికి పని చేసే సాధారణ హక్కును కల్పిస్తుంది.

సంస్థాగతంగా వనరులను పున: పంపిణీ చేసే ప్రగతిశీల పన్నుల విధానాన్ని రాజకీయ చైతన్యం గల ప్రజలు సమర్థించాలి. మనం, మన తోటి పౌరుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. మనం ఒకే దేశంలో నివసిస్తున్నాం, దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాం, జాతీయ జెండాకు వందనం చేస్తున్నాం. అవే చట్టాలకు లోబడి ఉంటున్నాం. రాజకీయ చైతన్యం గల సమాజంలో ప్రతీ పౌరుడు సమానమైన నైతిక, రాజకీయ విలువల్ని కలిగి ఉండాలి. రాజకీయ జోక్యం, సమానత్వ సమాజాన్ని సృష్టించి, పోషించాలి. చివరగా, ఇతరుల పట్ల మన బాధ్యత, కనీస సామాజిక ఆదాయం మంజూరు చేయడంతోనే నిలిచిపోతుందా? సంతృప్తిగా జీవించగలిగే సమాజం వైపు మనం కలిసి పయనించకూడదా? మనల్ని సమానత్వ మార్గంలో నడిపించే సరైన పార్టీకి ఓటు వేయడమే నవ భారతం కోసం జరిగే పోరాటానికి నాంది. మనకున్న ప్రజాస్వామిక సాధనం, ఓటు ఒక్కటే. ప్రజాస్వామ్యం మనకందించిన అత్యంత అద్భుతమైన బహుమతి ‘సమానత్వం’. ఈ మాటను కూడా ఉచ్చరించని పార్టీకి ఓటు వేయడం, లేక ‘నోటా’పై ఓటు వేయడం ద్వారా మన ఓటును వృథా చెయ్యవద్దు.

# ఓటింగ్‌పై నిరాసక్తత ఎవరికి లాభం?




దేశంలో ఇప్పటిదాకా రెండు దఫాలుగా జరిగిన సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముగిసిన 189 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల శాతం 3 నుంచి 4 శాతం దాకా తగ్గింది. తొలి విడతలో 101 నియోజకవర్గాలకు పోలింగ్ జరిగితే ప్రస్తుత ఎన్నికల్లో 66.14 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 2019లో ఇవే నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం దాకా ఓటర్లు ఓట్లు వేశారు. రెండో దశలో కూడా ఇదే ఓటింగ్ తీరు కనిపించింది. ఇటీవల ముగిసిన రెండో దశలో 88 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం 66.71 శాతం ఓటర్లు ఓట్లు వేస్తే గడిచిన ఎన్నికల్లో ఓటర్లు ఇక్కడ 70 శాతం దాకా ఓట్లు వేశారు.

మొత్తం 2019తో ప్రస్తుత పోలింగ్ శాతాన్ని పోలిస్తే 3.5 నుంచి 4 దాకా పోలింగ్ శాతం పడిపోయింది. దీనితో దేశవ్యాప్తంగా తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి మోదం, ఎవరికి ఖేదం అనే విషయమై పార్టీల్లో, పరిశీలకుల్లో భిన్న రీతుల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి రెండు దశల ఎన్నికలే ముగిశాయి. ఇంకా ఐదు దశల్లో ఎన్నికలు జరగాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 70 శాతం పైగా ఓట్లు పడినప్పుడు బిజెపి 302 లోక్‌సభ సీట్లతో ఘన విజయం సాధించింది. ఈ దఫా ఓటింగ్ శాతం తగ్గడంతో ఓటర్ల నిరాసక్తత నెగటివ్ ఓటును సూచిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతుండగా, ఓటింగ్ తగ్గినా , పెరిగినా తమదే మూడోసారి విజయమని బిజెపి వర్గాలు చెబుతున్నాయి.ఓటింగ్ శాతం తగ్గడానికి మండే ఎండలే కారణమని ఎన్నికల సంఘం వర్గాలు చెబుతున్నాయి. మొదటి రెండు దశల ఎన్నికల్లో ఎండలు 44 డిగ్రీల ఫారెన్ హీట్‌కు పరిమితమైతే మే నెలలో ఇంకా ఎండలు విజృంభించే అవకాశముంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎండలు మే నెలలో 50 డిగ్రీలకు చేరినా ఆశ్చర్యం లేదని చెబుతున్నది. మండే ఎండలు, వీచే వడగాడ్పులు ప్రజలను ఇంటికే నిర్బంధం చేస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో మునుముందు జరుగబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనేది తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై గతంలో ఎన్నికల ఫలితాలు, సెఫాలజిస్టుల అంచనాలపై చర్చలు సాగుతున్నాయి. అయితే ఖచ్చితంగా ఓటింగ్ తక్కువైతే, ఎక్కువైతే అధికార పక్షానికి, విపక్షానికి లాభం జరుగుతుందనే శాస్త్రీయ అంచనాలు అయితే లేవు. ఎవరికి అనుకూలంగా వారు ఓటర్ టర్నవుట్‌ను మలుచుకుని జోస్యాలు చెబుతున్నారు.దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగబోయే ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని ‘ఇండియా’ కూటమి హోరాహోరీగా పోరాడుతున్నాయి. తగ్గిన ఓటింగ్ అంటే ఓటర్లలో ఉదాసీనత కనిపిస్తున్నదని, ఇది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని కాంగ్రెస్ చెబుతుండగా ఎండల కారణంగానే ఓటింగ్ శాతం తగ్గింది తప్ప మరొక కారణం కాదని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్‌లో ఎందరు పాల్గొన్నా అదంతా తమకు అనుకూల ఓటని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. 1952 నుంచి ఎన్నికల ఓట్ల శాతం, వివిధ పార్టీల గెలుపోటములను విశ్లేషిస్తే తక్కువ లేదా ఎక్కువ ఓట్లు పడితే అధికార లేదా విపక్షానికి విజయం తథ్యమనే విధంగా ఫలితాలు కనిపించడం లేదు.

ఎన్నికల సెఫాలజిస్టులు మాత్రం తగ్గిన ఓటింగ్ శాతం అధికార పార్టీలకు వ్యతిరేకంగా మారే అవకాశాలే ఎక్కువని చెబుతున్నారు. దీనితో ప్రధానంగా పోటీ పడే రెండు ప్రధాన కూటముల్లో తక్కువ ఓటింగ్ భయాందోళనలు నెలకొన్నాయి. అయినా రెండు కూటములు తమదే విజయమంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం విశేషంగా చెప్పవచ్చు. దీనిపై వాదోపవాదాలు ఎలా వున్నా 50 డిగ్రీలకు పైగా వాతావరణం పెరిగితే ప్రజలు బయటికి వచ్చి క్యూలో నిలబడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఓటింగ్ సమయం ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 5 గం. దాకా ఉంది. ఉదయం 8 దాటితే ఎండలు ప్రజలను వణికిస్తున్నాయి. దీనికి తోడు వడగాడ్పులు అనేక మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. మరోవైపు కరంటు కోతలు ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కల్పించే అవకాశాలున్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఎన్నికలు జరిపి ఇప్పుడు ఓటింగ్ శాతం తగ్గిందనో, పెరిగిందనో చర్చించడం సరైనది కాదని రాజకీయ పండితులు అంటున్నారు. తెలంగాణలో ఎన్నికల సంఘం కాస్త జాగ్రత్త పడి పోలింగ్ సమయాన్ని 6 గం. దాకా పొడిగించమని అడగడం, కేంద్ర ఎన్నికల సంఘం అంగీకరించడం సరైన నిర్ణయమనే చెప్పక తప్పదు.

RNI TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# డోబ్రియల్ కన్నుగప్పి ఫారిన్‌టూర్!

**అటవీశాఖలో కొందరు అధికారులు**

**నిర్వాకం 'ఎకోటూరిజం' అధ్యయనం**

**ముసుగులో అడ్డగోలు వ్యవహారం**

**సంబంధిత మంత్రి, ఉన్నతాధికారి**

**అనుమతి లేకుండానే కెన్యా,**

**టాంజానియాకు జిఏడి అనుమతితో**

**వెళ్లొచ్చిన అధికారుల బృందం**

హైదరాబాద్ : ఆ శాఖ ఉన్నతాధికారికి తెలియకుండానే ఆ శాఖలో పనిచేసే ఏడుగురు అధికారులు విదేశీ టూర్‌కు వెళ్లారు. ఈ వి దేశీ పర్యటనకు ఆ శాఖ ఉన్నతాధికారితో పాటు సంబంధిత మంత్రి అనుమతి ఉండాలన్నా నిబంధనను సైతం పక్కనబెట్టి ఈ ఏడుగురు అధికారులు విదేశీ టూర్‌కు వెళ్లడం విశేషం. ఈ విదేశీ టూర్‌కు విచిత్రంగా జిఏడి అనుమతి ఇవ్వడం, ఈ విష యం కనీసం మంత్రి కొండా సురేఖకు కూడా తెలియకపోవడంతో ఈ విషయం కాస్త వివాదస్పదమయ్యింది. ప్రస్తుతం ఈ ఏడుగురు అధికారుల టూ ర్‌కు సంబంధించి ఆ శాఖ ఉన్నతాధికారి సిఎంకు, కేంద్ర అటవీశాఖకు ఫిర్యాదు చేయనున్నట్టుగా తెలిసింది.రాష్ట్రంలో ఎకోటూరిజాన్ని అభివృద్ధి చే యడానికి ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా అటవీశాఖ, టూరిజం, రెవెన్యూ, దేవాదాయ శాఖకు చెందిన అధికారులు కొన్ని దేశాలు, రాష్ట్రాల్లో పర్యటించి ఆయా దేశాలు, ఆయా రా ష్ట్రాల్లో అక్కడ ఎకో టూరిజానికి సంబంధించి ఎ లాంటి చర్యలు చేపట్టారు, అక్కడి పాలసీకి సంబంధించిన విధి, విధానాలు అధ్యయనం చేయాలని ప్రభుత్వం సూచించింది.అందులో భాగంగా ఎకో టూరిజం పాలసీ రూపకల్పనలో అటవీ, దేవాదాయ, రెవెన్యూ, పర్యాటక శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనికి ముఖ్యపాత్రదారిగా అటవీశాఖ ఉండాలని ప్రభుత్వం సూచించింది.ప్రభుత్వ ఆదేశాలను ఆసరాగా చేసుకొని కొందరు అటవీశాఖకు చెందిన అధికారులు ఆ శాఖ పిసిసిఎఫ్ (అటవీ సంరక్షణ అధికారి, డోబ్రియల్‌కు) సమాచారం ఇవ్వకుండా, కనీసం ఆయన అనుమతి లేకుండానే కెన్యా, టాంజానియా పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు ఈనెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు అక్కడ పర్యటించారు. అయితే, ఈ ఏడుగురు విదేశీ పర్యటనలకు వెళ్లేటప్పుడు అటవీశాఖ ఉన్నతాధికారి డోబ్రియల్ నుంచి అనుమతి తీసుకోకుండా జిఏడి నుంచి మాత్రమే అనుమతి తీసుకొని ఈ పర్యటనకు వెళ్లడం విశేషం. ఈ పర్యటనకు సంబంధించి కనీసం సమాచారం మంత్రి కొండా సురేఖకు కూడా తెలియదని ఆ శాఖ అధికారులు పేర్కొంటుండడం గమనార్హం.ఈనెల 18వ తేదీన కెన్యా పర్యటనకు జిఏడి అనుమతిఈనెల 18.02.2025వ తేదీన జిఓ ఆర్‌టి నెంబర్ 224ను జారీ చేస్తూ జిఏడి స్పెషల్ (ఏ) డిపార్ట్‌మెంట్ ఈ విదేశీ పర్యటనకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. కెన్యా పర్యటనకు వెళ్లిన వారిలో సునీతా ఎం.భగవత్ (అడిషనల్ పిసిసిఎఫ్) (అడ్మిన్), శాంతారం (ఐఎఫ్‌ఎస్, ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్), డా.సునీల్ ఎస్.హేరామంత్ (ఐఎఫ్‌ఎస్, జూపార్క్, డైరెక్టర్), డా.జి.చంద్రశేఖర్ రెడ్డి (ఐఎఫ్‌ఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ, టు సిఎం), రాజశేఖర్ పెట్లా (ఐఎఫ్‌ఎస్, నల్లగొండ, డిఎఫ్ఓ), రోహిత్ గోప్డి, (ఐఎఫ్‌ఎస్, డిఎఫ్ఓ, నాగర్‌కర్నూల్), ఎల్.రంజిత్ నాయక్, (ఐఎఫ్‌ఎస్, ఈడీ ఎకో టూరిజం, టిజిఎఫ్‌డిసి)లు అధికారులు ఉన్నారు. ఈ ఏడుగురిలో ఒకరిద్దరూ వారి దగ్గరి బంధువులు కూడా ఉండడం, వారికి ఈ పర్యటనకు ఎలాంటి సంబంధం లేకున్నా కావాలనే వారిని కూడా ఈ పర్యటనకు తీసుకెళ్లారని అటవీశాఖ వర్గాలు ఆరోపిస్తున్నాయి.%కెన్యా పర్యటనకు ముందు సింగపూర్, ఆస్ట్రేలియా దేశాలకు అధికారుల బృందాలను పంపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొందరు ఈ రెండు దేశాల పర్యటన జరగకుండా




సచివాలయంలో ఫైలును తొక్కిపెట్టి ముందుగా కెన్యా పర్యటనకు వెళ్లినట్టుగా అటవీశాఖ అధికారులు ఆరోపిస్తున్నారు. సింగపూర్, ఆస్ట్రేలియా పర్యటనలో ఈ అధికారుల పేర్లు లేకపోవడం వల్లే ఈ పర్యటన ఫైలును తొక్కిపట్టి, ఈ ఏడుగురు అధికారులు కెన్యా, టాంజానియాలకు వెళ్లారని ఆ శాఖ అధికారులు విమర్శిస్తున్నారు. అయితే అటవీశాఖ అధికారులతో పాటు ఈ పర్యటనకు దేవాదాయ, రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులను తీసుకెళ్లాలని గతంలో ప్రభుత్వం సూచించినా కనీసం ఈ విషయాన్ని వారు పట్టించుకో లేదని, కావాలనే ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆ శాఖ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే 12 సర్క్యూట్లలో 40 ఎకో టూరిజం స్పాట్‌లఎకో టూరిజం పాలసీ అమలుకు తెలంగాణ అటవీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషన్ ద్వారానే ఎకో టూరిజం ప్రాజెక్టులను అమలు చేయనున్నారు. ఎకో టూరిజం ప్రాజెక్టుల ఆమోదానికి ఎకో టూరిజం ప్రాజెక్టు స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తారు. ఎకో టూరిజం కేంద్రాల అభివృద్ధికి పిపిపి పద్ధతుల్లో నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ ఆర్), ఇతర నిధులను సమీకరించాలని అటవీశాఖ భావిస్తోంది. మొత్తంగా ఎకో టూరిజం కేంద్రాల నిర్వహణ అనేది పూర్తిస్థాయిలో ప్రభుత్వ పరంగా అటవీశాఖ ద్వారా నిర్వహించకుండా ప్రైవేటు ఏజెన్సీలకు బాధ్యతలు ఇస్తే మరింత పకడ్బందీగా అమలు చేసే అవకాశం ఉందని అధి కారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 12 సర్క్యూట్లలో 40 ఎకో టూరిజం స్పాట్‌లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. అడ్వెంచర్, రిక్రి యేషన్, ఆధ్యాత్మిక, వారసత్వ, సినీ, వెడ్డింగ్, నేచర్ వైల్డ్‌లైఫ్, హెరిటేజ్– కల్చర్ తదితర అంశాల ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి వాటిని ఎకో టూరిజం ప్రదేశాలుగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు ఈనెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు అక్కడ పర్యటించారు. అయితే, ఈ ఏడుగురు విదేశీ పర్యటనలకు వెళ్లేటప్పుడు అటవీశాఖ ఉన్నతాధికారి డోబ్రియల్ నుంచి అనుమతి తీసుకోకుండా జిఏడి నుంచి మాత్రమే అనుమతి తీసుకొని ఈ పర్యటనకు వెళ్లడం విశేషం. ఈ పర్యటనకు సంబంధించి కనీసం సమాచారం మంత్రి కొండా సురేఖకు కూడా తెలియదని ఆ శాఖ ఉద్యోగులు పేర్కొంటుండడం గమనార్హం.ఈనెల 18వ తేదీన కెన్యా పర్యటనకు జిఏడి అనుమతిఈనెల 18.02.2025వ తేదీన జిఓ ఆర్‌టి నెంబర్ 224ను జారీ చేస్తూ జిఏడి స్పెషల్ (ఏ) డిపార్ట్‌మెంట్ ఈ విదేశీ పర్యటనకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. కెన్యా పర్యటనకు వెళ్లిన వారిలో సునీతా ఎం.భగవత్ (అడిషనల్ పిసిసిఎఫ్) (అడ్మిన్), శాంతారం (ఐఎఫ్‌ఎస్, ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్), డా.సునీల్ ఎస్.హేరామంత్ (ఐఎఫ్‌ఎస్, జూపార్క్, డైరెక్టర్), జి.చంద్రశేఖర్ రెడ్డి (ఐఎఫ్‌ఎస్), రాజశేఖర్ పెట్లా (ఐఎఫ్‌ఎస్, నల్లగొండ, డిఎఫ్ఓ), రోహిత్ గోప్డి, (ఐఎఫ్‌ఎస్, డిఎఫ్ఓ, నాగర్‌కర్నూల్), ఎల్.రంజిత్ నాయక్, (ఐఎఫ్‌ఎస్, ఈడీ ఎకో టూరిజం, టిజిఎఫ్‌డిసి)లు అధికారులు ఉన్నారు. అయితే ఈ పర్యటనలో ఒకరిద్దరూ దగ్గరి బంధువులు కూడా ఉండడం, వారికి ఈ పర్యటనకు ఎలాంటి సంబంధం లేదని కావాలనే వారిని కూడా ఈ పర్యటనకు తీసుకెళ్లారని ఆ శాఖ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

సింగపూర్, ఆస్ట్రేలియా పర్యటనలు%ా.

%కెన్యా పర్యటనకు ముందు సింగపూర్, ఆస్ట్రేలియా దేశాలకు అధికారుల బృందాలను పంపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొందరు ఈ రెండు దేశాల పర్యటన జరగకుండా సచివాలయంలో ఫైలును తొక్కిపెట్టి ముందుగా కెన్యా పర్యటనకు వెళ్లినట్టుగా అటవీశాఖ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. సింగపూర్, ఆస్ట్రేలియా పర్యటనలో ఈ అధికారుల పేర్లు లేకపోవడం వల్లే ఈ పర్యటన జరగకుండా ముందుగా ఈ అధికారులు కెన్యా, టాంజానియాలకు వెళ్లారని ఆ శాఖ ఉద్యోగులు విమర్శిస్తున్నారు. అయితే అటవీశాఖ అధికారులతో పాటు ఈ పర్యటనకు దేవాదాయ, రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులను తీసుకెళ్లాలని గతంలో ప్రభుత్వం సూచించినా కనీసం ఈ విషయాన్ని వారు పట్టించుకోలేదని ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆ శాఖ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే 12 సర్క్యూట్లలో 40 ఎకో టూరిజం స్పాట్‌లఎకో టూరిజం పాలసీ అమలుకు తెలంగాణ అటవీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషన్ ద్వారానే ఎకో టూరిజం ప్రాజెక్టులను అమలు చేయనున్నారు. ఎకో టూరిజం ప్రాజెక్టుల ఆమోదానికి ఎకో టూరిజం ప్రాజెక్టు స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తారు. ఎకో టూరిజం కేంద్రాల అభివృద్ధికి పిపిపి పద్ధతుల్లో నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ ఆర్), ఇతర నిధులను సమీకరించాలని అటవీశాఖ భావిస్తోంది. మొత్తంగా ఎకో టూరిజం కేంద్రాల నిర్వహణ అనేది పూర్తిస్థాయిలో ప్రభుత్వ పరంగా అటవీశాఖ ద్వారా నిర్వహించకుండా ప్రైవేటు ఏజెన్సీలకు బాధ్యతలు ఇస్తే మరింత పకడ్బందీగా అమలు చేసే అవకాశం ఉందని అధి కారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 12 సర్క్యూట్లలో 40 ఎకో టూరిజం స్పాట్‌లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. అడ్వెంచర్, రిక్రి యేషన్, ఆధ్యాత్మిక, వారసత్వ, సినీ, వెడ్డింగ్, నేచర్ వైల్డ్‌లైఫ్, హెరిటేజ్– కల్చర్ తదితర అంశాల ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి వాటిని ఎకో టూరిజం ప్రదేశాలుగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

# బిఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే ఎస్-ఎల్‌బిసి ప్రమాదం

**అధికారంలో ఉన్నన్నాళ్లు ప్రాజెక్టును పట్టించుకోలేదు**

**టన్నెల్‌లో నీటి తొలగింపు పనులు చేపట్టలేదు డీవాటరింగ్‌కు**

**కనీసం కరెంట్ కూడా ఇవ్వలేదు అప్పుడే ప్రాజెక్టును**

**పూర్తి చేసి ఉంటే గ్రావిటీ ద్వారా 30టిఎంసిల నీళ్లు**

**దక్కేవి రెండుమూడు రోజుల్లో సహాయక**

**చర్యలు పూర్తి మూడు నెలల్లో సొరంగం**

**పనులు పునఃప్రారంభం : మంత్రి ఉత్తమ్**



అచ్చంపేట/దోమలపెంట: ఎస్ఎల్‌బిసి ప్ర మాదానికి కారణం బిఆర్ఎస్ నిర్లక్ష్యమేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. డీ వాటరింగ్‌కు కరెంట్ ఇవ్వలేదని ఆరోపించారు. ప్రజల ఆకాంక్ష మేరకే తమ పాలన ఉంటుందని అ న్నారు బిఆర్ఎస్ పార్టీ సమర్థవంతంగా ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే ఇప్పటికే 3 నుంచి 4 లక్షల ఎకరాలకు నీరు అందేదని అన్నారు. హరీష్ రావుకు సిగ్గుండాలని ఆక్షేపించారు. ఆ పార్టీ హయాంలో ప్రతిపక్ష నేతలకు ప్రాజెక్టు చూసేందుకు కూడా వెళ్లనీయలేదని అన్నారు. తాము మాత్రం వారిని అలా చేయలేదని అన్నారు. దేవాదుల ప్రాజెక్టులో ఐదు మంది చనిపోతే ఐదు ఏళ్ల తర్వాత ఎముకలు బయటికి తీసిన విషయం హరీష్ రావు గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు పూర్తయితే గ్రావిటి ద్వారా 30 టిఎంసీలు తెలంగాణకు వస్తాయనే విషయాన్ని ఆయన మరిచిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు. కాగా దేశంలోని నిష్ణాతులతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేపట్టనున్నట్లు, మూడు నెలల్లో తిరిగి సొరంగ పనులు ప్రారంభించనున్నట్లు ఎస్ఎల్‌బిసి క్యాంపు కార్యాలయం దగ్గర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంత రావుతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిష్ణాతుల బృందాన్ని చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు.


రెండు మూడు నెలల్లో ఎస్ఎల్‌బిసి సొరంగ పనులను ప్రారంభించడం తన యొక్క దృఢ సంకల్పమని మంత్రి వివరించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద ఘటనలో టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గన్వేషణకు ముమ్మరం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. టన్నెల్‌లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం ద్వారా డిబిఎం ముందు భాగం చేరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. రెండు మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సొరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు. ఆర్మీ, నేవి, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నాట్లు టిబిఎం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుండి బయటకు తేవడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుండి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.

సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు. దేశంలోని మైనింగ్ ప్రమాదాలలో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతిక పర్జ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని, సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీంలకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఆర్మి, నేవి, ఎన్డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, సింగరేణి కాలరీస్ అండ్ మైనింగ్ ప్రతినిధుల బృందం, ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకుని పూర్తి ప్రణాళికతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలకు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్‌పి గైక్వాడ్ రఘునాథ్, టిఎస్ఎస్‌పిడిసిఎల్‌సి ఎండి ముషారఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా, జెపి కంపెని ప్రతినిధులు జరుగుతున్న సహాయక చర్యలపై ఉదయం జెపి కంపెని బేస్ క్యాంపులో సమీక్ష సమావేశం నిర్వహించారు.

బిఆర్ఎస్‌ది గ్లోబల్ ప్రచారం

బిఆర్ఎస్ వ్యవహరిస్తున్న ధ్వంద వైఖరి ఏమిటో తనకు అర్థం కావడం లేదని మంత్రి విమర్శించారు. వాళ్లది గ్లోబల్ ప్రచారంగా అభివర్ణించారు.

# బాధిత కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటాం ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘు



**ఏటూరునాగారం – ప్రభాత సూర్యుడు**తాడ్వాయి మండలం కామారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఆదివాసీ నాయకుడు కోర్నిబెల్లి రాఘవరావు గుండె పోటుతో మరణించగా మృతుడి కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున మండల కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండలం మరియు తాడువాయి మండలం లో గల ఉపాధ్యాయులు పాల్గొని నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ రెండు మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పురెడిపల్లి చెరువు మత్తడి తెగి రెండు సంవత్సరాలు వందల ఎకరాల బీడు భూములుగా మారిన వైనం

**కొండాయి గ్రామస్తులు ఆవేదనను పట్టించుకోని**

**అధికార యంత్రాంగం**

**ఏటూరునాగారం – ప్రభాత సూర్యుడు**2023 జూలై 27న సంభవించిన వరద ఉధృతి కి కొండాయి గ్రామం పూర్తి స్థాయిలో అస్తవ్యస్తనికి గురి అయి 8 మంది వరదలోనే జీవిడిచారు.పశువుల మందలు కళేభారాలుగా మిగిలాయి. కుటుంబాలన్ని నిరాశ్రయులయ్యారు. కూలిన ఇంటి నీ చూసి మరొక వ్యక్తి గుండె పోటుతో మరణించిన విషయం తెలిసిందే.పురేడు పల్లి చెరువు వరద ఉధృతి కి మత్తడి తెగి పోయింది.కొండాయి గ్రామ ప్రజలు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం గా ఉండే రైతాంగ వ్యవస్థ చతికిల పడింది. పంటలు వెద్దమన్న సాగు నీరు కరువై పంటలు ఎండిన గడ్డి లాగా మారిన దయనీయ స్థితి కనబడుతుంది. పలుమార్లు మత్తడి నిర్మాణం చేపట్టాలని అధికారులను, ప్రజాపతులను విన్నవించుకున్న పనులు సర్వేల వరకే పరిమిత అయ్యాయి కానీ నేటి వరకు పట్టించుకునే నాథుడే లేదని కొండాయి గ్రామ రైతాంగం ఆందోళనకు గురి అవుతున్నారు.దయచేసి పూరేడు పల్లి చెరువు మత్తడి నిర్మాణం చేపట్టి రైతాంగం కష్టాలు తీర్చాలని కొండాయి ప్రజలు వేడుకుంటున్నారు.



RNI: TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్-కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిందా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో
# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.



# నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛ్ఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు. కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందరరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.


# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందులోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ - బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.

**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హొటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# చెమట వాసనా?

చంకల్లో ఎక్కువగా చెమట పట్టడాన్ని హైపర్ హైడ్రోసిస్ అంటారు. ఇబ్బంది కలిగించే ఈ సమస్య అందరిలోనూ తలెత్తుతుంది. అతిగా చెమట పట్టడం వల్ల బట్టల మీద మరకలు, దుర్వాసన, తరచుగా బట్టలు మార్చుకోవడం మొదలైన ఇబ్బందులు తలెత్తుతాయి. అంతేకాదు ఈ సమస్య మన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. హైపర్‌హైడ్రోసిస్‌కు కొన్ని చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. నిపుణులను సంప్రదించిన తర్వాతే తగిన చికిత్సను ఎంచుకోవాలి.

**ప్రిస్క్రిప్షన్ స్ట్రెంత్ యాంటీ పెర్స్‌పిరెంట్స్:** మామూలు డియోడరెంట్ల లాంటివి పనిచేయనప్పుడు డాక్టర్లను సంప్రదించాలి. వాళ్లు చంకల్లో అతి చెమటను నివారించే యాంటీ పెర్స్‌పిరెంట్స్ సిఫారసు చేస్తారు. వీటిలో అల్యూమినియం క్లోరైడ్ హెక్సాహైడ్రేట్ లాంటివి అత్యధిక గాఢతలో ఉంటాయి కాబట్టి, నిపుణుల సలహా మేరకే వాడాలి.

**టాపికల్ యాంటీపెర్స్‌పిరెంట్స్:** చంకల్లో అతి స్వేదం సమస్యకు టాపికల్ యాంటీపెర్స్‌పిరెంట్స్ తేలికగా అందు బాటులో ఉన్న చికిత్స సదుపాయాలు. వీటిలో ఉండే అల్యూమినియం క్లోరైడ్ స్వేద గ్రంథుల్ని మూసేస్తుంది. అలా ఎక్కువ చెమట వెలువడటాన్ని తగ్గిస్తుంది. టాపికల్ యాంటీపెర్స్‌పిరెంట్స్‌ను పడుకునే ముందు చంకల్లో పొడి చర్మం మీద పూతగా రాసుకుంటే ఫలితం కనిపిస్తుంది.



**బొటాక్స్ ఇంజెక్షన్స్:** చంకల్లో చెమటకు బొట్యులినమ్ టాక్సిన్ కలిగిన బొటాక్స్ ఇంజెక్షన్స్ సమర్థమైన చికిత్స అందిస్తాయి. బొట్యులినం టాక్సిన్ చంకల్లో చెమటను ప్రేరేపించే రసాయన సిగ్నల్స్‌ను అడ్డుకుంటాయి. కొన్ని నెలలపాటు ప్రభావం చూపే బొటాక్స్ ఇంజెక్షన్లను వైద్యుడి ద్వారానే తీసుకోవాలి. క్రమం తప్పకుండా ఇంజెక్షన్లు తీసుకుంటేనే అతి స్వేదం సమస్య నుంచి ఉపశమనం కొనసాగుతుంది.

**అయాన్‌టోఫోరసిస్:** ఇందులో భాగంగా నీళ్ల ద్వారాగానీ, లేదంటే తడి ప్యాడ్‌ను చంకల్లో ఉంచి ఓ మోస్తరు విద్యుత్తును చంకల్లోకి పంపిస్తారు. దీంతో స్వేద గ్రంథులు తాత్కాలికంగా పూడుకుపోతాయి. అలా అధికంగా చెమట పట్టడం నుంచి విముక్తి లభిస్తుంది. మంచి ఫలితాలు రావడానికి ఈ చికిత్సను కొన్ని వారాలకు ఒకసారి నిపుణుల పర్యవేక్షణలో చేయించుకోవాలి.

**లేజర్ చికిత్స:** లేజర్ అబ్లేషన్, లేజర్ లైపోలైసిస్ చంకల్లో చెమటకు మంచి చికిత్స. ఈ చికిత్సలో చంకల్లో స్వేద గ్రంథుల్ని లక్ష్యంగా చేసుకుని చికిత్స చేస్తారు. దాంతో చెమట వెలువడటం తగ్గిపోతుంది. లేజర్ థెరపీతో చర్మంపై కోత తక్కువగా ఉంటుంది (మినిమల్లీ ఇన్వేసివ్). అదే సమయంలో సమస్యకు పరిష్కారం తొందరగా దొరుకుతుంది. కానీ, లేజర్ చికిత్స మీ చర్మానికి తగిందో కాదో డాక్టర్‌ను సంప్రదించాకే నిర్ధారించుకోవాలి.

**సర్జరీ ద్వారా:** మామూలు చికిత్సల ద్వారా హైపర్‌హైడ్రోసిస్ సమస్య ఏమాత్రం తగ్గకపోతే వైద్యులు సర్జరీని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఇలాంటివా టిలో ఆగ్జిలరీ స్వెట్ గ్లాండ్ సక్షన్ క్యూరెటేజ్ ఒకటి. దీని ద్వారా చంకల్లో స్వేద గ్రంథుల్ని పూర్తిగా తొలగిస్తారు. మరో చికిత్స థొరాసిక్ సింపథెక్టమీ. ఇందులో చెమట ఉత్పత్తికి మూలమైన నరాలను కత్తిరించిడం లేదా ముడివేయడం చేస్తారు. అయితే సర్జరీని చివరి అస్త్రంగా మాత్రమే ఎంచుకోవాలి. అదీ నిపుణుడిని సంప్రదించిన తర్వాతే.

## వెజిటేరియన్లు అయిన పిల్లలకు ప్రొటీన్ ఎలా?

# ఎలాంటి ఆహారం పెట్టాలి?

పిల్లల ఎదుగుదలకు ప్రొటీన్ చాలా అవసరం. కానీ శాకాహారులకు సాధారణ ఆహారంలో అది సరిపడినంత దొరకడం కష్టం అంటారు కదా! మరి వెజిటేరియన్లు అయిన పిల్లలు చక్కగా ఎదగాలంటే ఎలాంటి ఆహారం పెట్టాలి. జీడిపప్పు, బాదం లాంటి ఖరీదైనవి కాకుండా మామూలు ఆహారం తినేవాళ్లకు కూడా సరిపోయేలా ఏమైనా పదార్థాలు ఉన్నాయా? తెలుపగలరు.



చ నిర్మాణంలోనూ, దాని పనితీరులోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుంది. మన శరీరంలోని సగానికిపైగా ప్రొటీన్ కండరం రూపంలో మిగతాది ఎముక, మజ్జ, చర్మాల్లో ఉంటుంది. 20 దాకా అమైనో యాసిడ్ల సమ్మేళనంగా ఇది తయారైక్కని పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు అత్యావశ్యకం. అందులోనూ శరీర నిర్మాణానికి ప్రొటీన్ చాలా అవసరం. ప్రతి కణంతే, అందులో 9 ముఖ్యమైన వాటిని మనం ఆహారం ద్వారా తీసుకోవలసిందే.

సాధారణంగా మాంసంలో దొరికే ప్రొటీన్‌లో ఇవన్నీ ఉంటాయి. శరీరం దాన్ని బాగా శోషించుకుంటుంది కూడా. కానీ శాకాహారం విషయంలో ఇలా ఉండదు. ఈ పదార్థాల్లో కొన్ని రకాల అమైనో యాసిడ్లు తక్కువగా దొరుకుతాయి. తృణధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుల సమ్మేళనంగా మన ఆహారాన్ని మలచుకుంటే ఇవన్నీ దొరకడం కష్టమేం కాదు. ఇందుకోసం, 3:1 నిష్పత్తిలో ధాన్యాలు, పప్పులు కలిపి తీసుకోవాలి. రోజూ పావు లీటరు పాలు దీనికి జోడించాలి.

కందులు, పెసలు, ఉలవలు, మినుములు, బఠాణీలు, శనగలు, బొబ్బర్లు, బీన్స్‌లాంటి చిక్కుడు జాతి గింజల్లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. అలాగే బాదం, పిస్తా, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, గుమ్మడి, అవిసె గింజల్లో కూడా ఇది అధిక మోతాదులో దొరుకుతుంది. విభిన్న రకాల రుచికరమైన వంటల రూపంలో వీటిని ఆహారంలో భాగం చేయడం ద్వారా మనం పిల్లలకు కావలసిన ప్రొటీన్‌ని అందించగలుగుతాం.

ఉడికించిన శనగలు, అలసందలు, బొబ్బర్లతో గుగ్గిళ్లు చేసి పెట్టొచ్చు. పెసరట్టు పప్పుల చట్నీ, పెసలు కందులు వేసిన కిచిడీలు, బిసిబేళా బాత్, పచ్చి శనగపప్పు గోధుమపిండితో చేసే పోలెలు కూడా మంచివే.

పనీర్ పులావ్, సోయా పులావ్ లాంటివీ బాగుంటాయి. మొలకెత్తిన గింజలతో చేసే స్టీమ్డ్ టిక్కా, సున్నుండల్లాంటివి బలాన్నిస్తాయి. ఇడ్లీ, దోశల్లోనూ ప్రొటీన్ దొరుకుతుంది.

బతుకమ్మ పండుగకు చేసే రకరకాల సత్తుపొడులు, శనగపప్పు కలిపి చేసే సర్వపిండి కూడా ఈ కోవలోవే.

పండ్లలో గింజల్ని కలిపి ఇవ్వచ్చు. దానిమ్మ గింజల్లో గుమ్మడి, పుచ్చ లేదా సన్‌ఫ్లవర్ గింజల్లాంటివి కలిపి పెట్టొచ్చు.


గ్లాసెడు పాలల్లో డ్రైఫ్రూట్ పొడి కలిపి, లేదా చిరుధాన్యాలను మొలకెత్తించి బెల్లంతో కలిపిన పొడి కలిపి ఇవ్వచ్చు.

మజ్జిగ, పెరుగు, చల్లచారు కూడా ప్రొటీన్ అందించేవే.

## కుంకుమ పువ్వును ఇలా వాడితే..

# డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదు..!

కుంకుమపువ్వు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాల్లో ఒకటి. నిజానికి కుంకుమ పువ్వును క్రోకస్ సాటివస్ అనే మొక్క పువ్వు పుప్పొడి నుంచి సేకరిస్తారు. ఈ పుప్పొడి రేకులను ఎండబెట్టి కుంకుమ పువ్వుగా చేస్తారు. కుంకుమ పువ్వును ఆంగ్లంలో సాఫ్రాన్ అంటారు. కుంకుమపువ్వును రకరకాల స్వీట్లను తయారు చేయడం వాడుతారు. ఆయురే ్వదం పరంగా కూడా దీన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. కుంకుమపువ్వులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, థయామిన్, ఫోలేట్, విటమిన్ బి6, కాపర్ వంటి పోషకాలు లభిస్తాయి. కుంకుమ పువ్వు ఆయుర్వేదంలో ఒక అద్భుతమైన ఔషధ మూలిక. అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడేందుకు కుంకుమపువ్వును తీసుకుంటారు. కుంకుమ పువ్వు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు



**నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది:** కుంకుమపువ్వులో ఒత్తిడిని తగ్గించే చాలా శక్తివంతమైన పదార్థాలు ఉన్నాయి, ఇవి మీ మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. మీరు బాగా ఎక్కువసేపు నిద్రపోవడానికి సహాయపడతాయి. మీకు నిద్రలేమి వంటి సమస్యలు ఉంటే, మీరు ప్రతిరోజూ కుంకుమపువ్వును తీసుకోవాలి. ఇది మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**జీర్ణ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం:** ఔషధ గుణాలు కలిగిన కుంకుమపువ్వును తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు నయమవుతాయి. గ్యాస్, అజీర్ణం ఆమ్లత్వం మొదలైన వాటి నుండి ఉపశమనం వంటిది. కాబట్టి రోజూ పాలతో కుంకుమపువ్వును తినండి.

**కుంకుమపువ్వు కంటి చూపును మెరుగుపరుస్తుంది:** కుంకుమపువ్వు కళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడతాయి. వయసు పెరిగే కొద్దీ దృష్టిలోపం ఉన్నవారు కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఇందులో క్రోసిన్ సఫ్రానల్ వంటి కెరోటినాయిడ్లు ఉన్నాయి, ఇవి కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**జ్ఞాపకశక్తిని బలపరుస్తుంది:** ఆయుర్వేద వైద్య పద్ధతుల ప్రకారం, కుంకుమపువ్వు మానసిక శక్తిని పెంపొందిం చడంలో చాలా ప్రభావవంతమైనదిగా పరిగణించబడుతుంది. ఇందులో కుంకుమపువ్వులో ఉండే ప్రత్యేక యాంటీఆక్సిడెంట్లు అల్జీమర్స్ వ్యాధి లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి.

**బరువును తగ్గిస్తుంది:** ఒక చిటికెడు కుంకుమపువ్వు మీ ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది, తద్వారా మీకు అతిగా తినే అలవాటు ఉంటే దానిని దూరం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కుంకుమపువ్వు తీసుకోవడం మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. .

**చర్మ సౌందర్యం పెంచుతుంది:** కుంకుమపువ్వులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, బ్లాక్ హెడ్స్ మచ్చలు వంటి చర్మ సంబంధిత సమస్యలను నయం చేయడంలో సహాయపడతాయి.

**కుంకుమపువ్వు ఎలా తీసుకోవాలి?**

కుంకుమపువ్వును అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. పాలలో కుంకుమపువ్వు కలిపి త్రాగడం ఒక మంచి పద్ధతి. కుంకుమపువ్వులో అనేక ఆరోగ్యాన్ని పెంపొందించే లక్షణాలు ఉన్నాయి, కాబట్టి దీనిని అనేక సాంప్రదాయ ఔషధాలలో కూడా ఉపయోగిస్తారు. అయితే కుంకుమ పువ్వు అతిగా వాడితే అజీర్తి చేసే అవకాశం ఉంటుంది. అందుకే మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి కుంకుమపువ్వు ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసుకోవడానికి వైద్యుడిని సంప్రదించండి.



# పోహా వహ్వా!

**పోహాను మనం అటుకులు అని పిలుస్తాం. ఇవంటే శ్రీకృష్ణ భగవానుడికి ఎంతో ఇష్టమని తెలిసిందే. అందుకే, కష్టాల్లో ఉన్న కుచేలుడు తన మిత్రుడికి గుప్పెడు అటుకులు తీసుకువెళ్తాడు. అపారమైన సంపదలు వరంగా పొందుతాడు. ఉదయం వేళ, సాయంత్రాల్లో ఉపాహారంగా పోహాను మించిన మంచి ఆహారం ఇంకోటి లేదంటే అతిశయోక్తి కాదు. భూమ్మీద మనిషి తొలి చిరుతిండ్లలో పోహా ఒకటి.**

**అరుగుదల తేలిక...**

పోహాను పిల్లలు మొదలుకొని పెద్దల వరకు ఎవ్వరైనా సరే నిరభ్యంతరంగా తినేయవచ్చు. తేలికగా అరిగిపోతాయి. అంతేకాదు వీటితో ఉపాహారం చేసుకోవడం క్షణాల్లో పని.

**శక్తిదాయిని...**

పోహా శరీరానికి శక్తిని ఇచ్చే ఆహారపదార్థం. దీంతో తిన్న వెంటనే కొంతసేపటి వరకు చురుగ్గా ఉంటాం. పిండిపదార్థాలు మాత్రమే ఉండే ఇతర పదార్థాలతో పోలిస్తే పోహా ఆరోగ్యకరమైనది. ఇందులో ఫైబర్ ఉంటుంది. రక్తంలోకి చక్కెరను నిదానంగా విడుదలయ్యేలా చేస్తుంది కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారికీ పోహా మంచి ఆహారమే. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగిస్తుంది. పైగా ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా. గ్లూటెన్ అలర్జీ ఉన్నవాళ్లూ ఎంచక్కా తినొచ్చు.

**పోషకాల పెన్నిధి...**

పోహాలో ఐరన్ కొద్దిమొత్తంలో ఉంటుంది. ముడిబియ్యంతో చేస్తారు కాబట్టి బి విటమిన్ కూడా ఉంటుంది. బ్రేక్‌ఫాస్ట్ కోసం పోహాలో పల్లీలు జోడిస్తాం. దీంతో ప్రొటీన్లు, యాంటీఆక్సిడెంట్లు కలిసి పోహాను మరింత ఆరోగ్యకరంగా మారుస్తాయి. నిమ్మరసం చిలకరించడంతో విటమిన్ సి తోడవుతుంది. ఇది అటుకులు, పల్లీల్లో ఉండే ఐరన్ శరీరానికి అందేలా దోహదపడుతుంది.

**మరింత ఆరోగ్యం కావాలా?**

అయితే రెడ్ రైస్‌తో తయారైన అటుకులు తీసుకోవాలి. వీటికి ఎర్ర రంగును ఇచ్చేది ఆంథోసైనిన్ అనే పిగ్మెంట్. పైగా ఇది యాంటీఆక్సిడెంట్ కూడా. ఇందులో ఫైబర్, విటమిన్ బి, కాల్షియం, జింక్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం కూడా ఎక్కువగానే ఉంటాయి.


**రకరకాలుగా...**

అటుకులను తీసుకుని. ఆవాలు, కరివేపాకు, పల్లీలు, ఆలుగడ్డ ముక్కలు, బఠానీలతో పోపు వేసుకోవాలి. దీనిపై నిమ్మరసం చిలకరించుకోవాలి. అవసరం అనుకుంటే పుట్టగొడుగులు, మిరియాలు, చీజ్ కలుపుకోవచ్చు. పాలకూర కూడా వేసుకోవచ్చు. టోఫు, మొలకలు, సోయా ఉండలు జోడించి మరింత రుచికరంగా మార్చుకోవచ్చు.

**ఎలా తిన్నా మంచిదే...**

కొంతమంది అటుకులకు పెరుగు కలుపుకొనీ తింటారు. ఇలా చేయడం వల్ల శరీరానికి కాల్షియం అందుతుంది. అటుకులు, ఆవకాయ, పెరుగు మిశ్రమం రుచి తెలుగువారికి పాత అనుభూతే. కొంతమంది చక్కెర వేసిన పాలలో అటుకులు కలుపుకొని కూడా తింటారు. ఎలా తిన్నా అటుకులు మంచే చేస్తాయి.


# ఒత్తిడి తిండి.. ముప్పేనండి



ఉరుకులు పరుగుల జీవితం కొన్నిసార్లు ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళన, తలనొప్పులు, గుండె, శ్వాస సమస్యలు తదితర మానసిక, శారీరక దుష్ప్రభావాలకు దారితీస్తున్నది. ముఖ్యంగా ఉద్యోగాలు చేస్తున్న వారిలో గడిచిన కొన్నేళ్లుగా ఒత్తిడి తిండిగా పిలిచే-స్ట్రెస్ ఈటింగ్ పెరిగిపోతున్నది. ఇది రాత్రిళ్లు ఉద్యోగాలు చేసేవారిలో మరీ అధికంగా ఉందంటున్నారు నిపుణులు. అయితే, చాలామందికి తమ జీవిత విధానం ఎలా ఉందో గమనించుకునే తీరిక లేకుండా పోయింది. ఈ సమస్యను వదిలించుకోవడానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి.


**కారణాలు**

- ప్రతికూల ఆలోచనలు ఉన్నవాళ్లు వాటిని నియంత్రించుకోవడం ఎలాగో తెలియకపోవడంతో ఏదో ఒకటి ఆబగా తినేస్తుంటారు.
- అధిక ఒత్తిడి శరీరంలో సెరటోనిన్ స్థాయుల మీద ప్రభావం చూపుతుంది. దీనివల్ల ఎక్కువ కొవ్వు, చక్కెర ఉన్న ఆహారం పట్ల నాలుక గుంజుతుంది.
- మితిమీరిన ఆందోళన కూడా తిండి ఎక్కువగా తినడానికికారణమవుతుంది.
- వ్యాయామం చేయకపోవడం వల్ల విసుగ్గా ఉంటుంది. దీంతో మనసు అనారోగ్యకరమైన జంక్‌ఫుడ్ వైపు మళ్లుతుంది.



**దుష్ప్రభావాలు**

- కావాల్సిన దానికంటే ఎక్కువగా తింటాం. తినే తిండి మీద నియంత్రణ ఉండదు.
- టీవీ చూస్తూ, స్మార్ట్‌ఫోన్లు వాడుతూ పరిమితికి మించి తింటూ ఉంటాం. ఇది ఊబకాయానికి దారితీస్తుంది.
- టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు, దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలు, గుండె కవాటాలకు సంబంధించిన సమస్యల బారినపడతాం.



**ఇవి తినొచ్చు**

- ఆపిల్, అరటి, ద్రాక్ష, నారింజ, జామ, బాదం, కాజు లాంటి ఆరోగ్యాన్నిచ్చే పండ్లు, గింజలు తీసుకోవాలి.
- విటమిన్లు, ఐరన్‌తో నిండిన తాజా పండ్లరసాలను తాగాలి.
- గుమ్మడి గింజలు, గ్రీన్ టీ, చేమంతి టీ (చమోమైల్ టీ), గుడ్లు లాంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి.
- బటర్ లేకుండా స్వీట్‌కార్న్, పాప్‌కార్న్ తీసుకుంటే మంచిది.

**కొన్ని చిట్కాలు**

- తినే మోతాదు తగ్గించుకోవాలి.
- రోజూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తగిన మోతాదులోనే తీసుకోవాలి.
- శ్వాస వ్యాయామాలు, ధ్యానం, యోగా లాంటివి సాధనచేయాలి.
- బరువును గమనించుకుంటూ ఉండాలి.
- టీవీలు చూస్తున్నప్పుడు, పనులు చేస్తున్నప్పుడు తినడం మానుకోవాలి.
- కాఫీ, స్వీట్లను పక్కనపెట్టాలి. ఇవి ఆందోళనను పెంచుతాయి.
- అవసరమైతే ఆహార నిపుణులను, డాక్టరును సంప్రదించాలి.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## సున్నా వడ్డీకే రూ. 5లక్షల వరకూ రుణం..

# మహిళలకు బంపర్ ఆఫర్..



కేంద్ర ప్రభుత్వం ఓ అద్భుతమైన పథకాన్ని ప్రారంభించింది. దీనిలో గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా గ్రూపులోని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. ఈ పథకం పేరు లక్ పతి దీదీ. దీనిలో మహిళలకు వివిధ రకాల నైపుణ్యాలను నేర్పించి, ఉపాధి కల్పిస్తారు. అయితే ఈ పథకం గురించి చాలా మందికి తెలీదు. ఈ నేపథ్యంలో అసలు లక్ పతి దీదీ పథకానికి అర్హత ఏమిటి? దానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి?%ప్రస్తుత సమాజంలో మహిళ కేవలం వంట గదికే పరిమితం కావడం లేదు. మకుటం లేని మహరాణిలా గృహ సీమను పాలిస్తూనే.. ఉద్యోగ, వ్యాపారాల్లోనూ సత్తా చాటుతోంది. మన దేశంలోని చాలా కంపెనీల్లో ప్రస్తుతం మహిళా సీఈఓలే ఉన్నారంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అయితే గ్రామీణ పరిస్థితులు దీనికి కొంచెం భిన్నంగా ఉండొచ్చు. అయితే మహిళలు ఆర్థిక స్వావలంబన, ఆర్థిక స్వాతంత్రం సాధిస్తేనే కుటుంబమైనా.. సమాజమైనా వేగంగా వృద్ధి సాధిస్తుందని అనేక మంది నిపుణులు సైతం చెబుతున్నారు. ఈ క్రమంలోనే మహిళా సంక్షేమానికి ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. అనేక పథకాలు అమలు చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఓ అద్భుతమైన పథకాన్ని ప్రారంభించింది. దీనిలో గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా గ్రూపులోని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. ఈ పథకం పేరు లక్ పతి దీదీ. దీనిలో మహిళలకు వివిధ రకాల నైపుణ్యాలను నేర్పించి, ఉపాధి కల్పిస్తారు. అయితే ఈ పథకం గురించి చాలా మందికి తెలీదు. ఈ నేపథ్యంలో అసలు లక్ పతి దీదీ పథకానికి అర్హత ఏమిటి? దానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి? ఎంత మొత్తంలో రుణం వస్తుంది? దాని ప్రయోజనాలు ఏంటి? పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..మహిళా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. వాటిల్లో ఈ లక్ పతి దీదీ ఒకటి. మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా 2023లో ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ దీనిని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే 2కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇటీవల ప్రవేశ పెట్టిన 2024-25 ఇంటరిమ్ బడ్జెట్లో దాదాపు 3కోట్ల మంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ధిచేకూర్చాలని నిర్ధేశించుకున్నారు. ఈ పథకాలనికి అర్హతల గురించి ఇప్పుడు చూద్దాం..ఇది మహిళలకు.. అది కూడా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ.. స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న వారికి మాత్రమే ఈ పథకం ద్వారా రుణం పొందేందుకు అర్హులు. 18 నుంచి 50 ఏళ్ల వయసు మధ్య ఉన్న వారు మాత్రమే దీనికి దరఖాస్తు చేసుకోవాలి.దరఖాస్తునకు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, ఎస్‌హెచ్‌జీ సభ్యత్వ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఫోన్ నంబర్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో అవసరం అవుతాయి. వీటిని సిద్ధం చేసుకున్నాక మీ జిల్లలోని మహిళా శిశు అభివృద్ధి శాఖకార్యాలయాన్ని సందర్శించాలి. అక్కడ లక్ పతీ దీదీ పథకం గురించి దరఖాస్తు అందుబాటులో ఉంటుంది.

# వ్యాపారం

## క్రెడిట్ కార్డు యూజర్లకు అలెర్ట్.. కార్డు తీసుకునేటప్పుడు ఆ తప్పులు చేశారో? ఇక అంతే..!




మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఎంపికలను బట్టి క్రెడిట్ కార్డ్‌ని ఎంచుకోవడం చాలా కష్టమైన పనిగా మారింది . మీరు క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు మీరు చేసే కొన్ని తప్పులు అధికంగా మీకు నష్టాన్ని చేకూరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మీ ఖర్చు అలవాట్లను అనుసరించడంతో పాటు మంచి క్రెడిట్ కార్డ్‌ని ఎంచుకోవడం చాలా ముఖ్యం.

క్రెడిట్ కార్డ్‌లు మన రోజువారీ ఆర్థిక అలవాట్లలో భాగంగా మారాయి. ఇటీవల్ కాలంలో లావాదేవీలు చేయడానికి క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగం తప్పనసరైంది. ఖర్చులను ట్రాక్ చేయడం సులభంగా ఉండడమే కాకుండా మనకు విలువైన కార్డ్‌లను ఎంచుకోవడంతో ద్వారా డబ్బు ఆదా చేసే అవకాశం ఉంది. అయితే మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఎంపికలను బట్టి క్రెడిట్ కార్డ్‌ని ఎంచుకోవడం చాలా కష్టమైన పనిగా మారింది . మీరు క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు మీరు చేసే కొన్ని తప్పులు అధికంగా మీకు నష్టాన్ని చేకూరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మీ ఖర్చు అలవాట్లను అనుసరించడంతో పాటు మంచి క్రెడిట్ కార్డ్‌ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. కాబట్టి క్రెడిట్ కార్డును ఎంచుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం.

ప్రజలు చేసే అతి పెద్ద తప్పులలో ఒకటి వారి ఖర్చు అలవాట్లను పరిగణనలోకి తీసుకోకుండా క్రెడిట్ కార్డ్‌ని ఎంచుకోవడం. విభిన్న క్రెడిట్ కార్డ్‌లు డైనింగ్, ట్రావెల్, కిరాణా లేదా ఇంధనం వంటి నిర్దిష్ట ఖర్చు వర్గాలకు అనుగుణంగా వివిధ రివార్డ్‌లు, ప్రయోజనాలను అందిస్తాయి . మీరు ఎక్కడ ఎక్కువ ఖర్చు చేస్తున్నారో అర్థం చేసుకోవడానికి గత కొన్ని నెలలుగా మీ ఖర్చు విధానాలను విశ్లేషించాలి. రివార్డ్‌లు, ప్రయోజనాలను పెంచుకోవడానికి మీ ఖర్చు అలవాట్లకు అనుగుణంగా ఉండే క్రెడిట్ కార్డ్‌ని ఎంచుకోవాలి.

క్రెడిట్ కార్డ్‌లు తరచుగా వార్షిక రుసుములతో వస్తాయి. ఇవి కార్డ్ జారీచేసేవారు, అందించే ప్రయోజనాలపై ఆధారపడి గణనీయంగా మారవచ్చు. కొన్ని కార్డ్‌లు ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ వంటి ప్రీమియం ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ అవి అధిక వార్షిక రుసుములతో రావచ్చు. వార్షిక రుసుమును చెల్లించడాన్ని సమర్థించడానికి మీ వినియోగ ఫ్రీక్వెన్సీని, ఈ ప్రయోజనాల నుంచి మీరు పొందిన విలువను పరిగణించాలి. ప్రత్యామ్నాయంగా మీరు ఖర్చులను తగ్గించుకోవాలనుకుంటే వార్షిక రుసుము లేని లేదా తక్కువ వార్షిక రుసుము కార్డ్‌ని ఎంచుకోవాలి.

# క్రీడలు

## ఐసీసీ ఆతిథ్యంతో కుదేలైన 3 దేశాలు.. అది అందని ద్రాక్షే.. లిస్ట్‌లో పాకిస్తాన్



2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోవడంతో ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఐసీసీ టోర్నమెంట్లను ఆతిథ్యం ఇచ్చి ఒక్క విజయం సాధించని దేశాల జాబితాలో కెన్యా, స్కాట్లాండ్లలో పాకిస్తాన్ జట్టు కూడా చేరింది. ఈ ఆర్టికల్ ఈ మూడు దేశాల పేలవమైన ప్రదర్శనను విశ్లేషిస్తుంది.

ప్రస్తుతం, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జరుగుతోంది. దీనిని పాకిస్తాన్ నిర్వహిస్తోంది. అయితే, ఈ టోర్నమెంట్ పాకిస్తాన్‌కు ఒక పీడకల లాంటిది. దీనికి ప్రధాన కారణం టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ఒక్క విజయం కూడా సాధించకపోవడమే. 9 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను నిర్వహించే అవకాశం పాకిస్థాన్‌కు లభించింది. కానీ, ఈ ఈవెంట్‌లో పాక్ జట్టు ఒక్క విజయం కూడా సాధించలేకపోయింది. దీనితో, పాకిస్తాన్ అవాంఛిత రికార్డుల జాబితాలో భాగమైంది. నిజానికి, ఐసీసీ వన్డే టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నప్పుడు ఒక్క విజయం కూడా సాధించని మూడవ దేశంగా పాకిస్తాన్ నిలిచింది.ఐసీసీ వన్డే టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నప్పుడు ఒక్క విజయాన్ని కూడా సాధించని 3 దేశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

3. పాకిస్తాన్, ఛాంపియన్స్ ట్రోఫీ 2025: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆతిథ్య హక్కులను పొందడానికి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చాలా కష్టపడాల్సి వచ్చింది. 29 సంవత్సరాల తర్వాత పాకిస్తాన్‌కు ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశం లభించడంతో పాకిస్తాన్ అభిమానులు దీనితో చాలా సంతోషంగా ఉన్నారు. కానీ ఆ జట్టు తన పేలవమైన ప్రదర్శనతో అభిమానుల ఉత్సాహాన్ని పూర్తిగా దెబ్బతీసింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ జట్టు ఒక్క విజయం కూడా సాధించలేదు. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోగా, ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన మొదటి జట్టుగా పాకిస్తాన్ జట్టు నిలిచింది. ఇంతలో, పాకిస్తాన్ జట్టు తన గ్రూప్‌లో చివరి స్థానంలో నిలిచింది.

## ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా భారత్..

# 2013 సీన్ రిపీట్ చేసిన పాకిస్తాన్..




ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. పాకిస్తాన్ జట్టు రెండు మ్యాచ్‌లు ఓడి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. 2013 తరువాత మళ్ళీ పాకిస్తాన్ చివరి స్థానంలో నిలిచింది. భారత్, న్యూజిలాండ్ తో మంచి ప్రదర్శన చేయాలి. పాకిస్తాన్ ఓటములతో భారత జట్టుకు టైటిల్ గెలుచుకునే అవకాశం పెరిగింది.: ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. భారత జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఇప్పటివరకు టీం ఇండియా ప్రదర్శన చాలా బాగుంది. భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్లను ఓడించి సెమీ-ఫైనల్‌కు చేరుకుంది. మరోవైపు, ఈ టోర్నమెంట్ ఆతిథ్య పాకిస్తాన్‌కు ఏమాత్రం మంచిది కాదు. ఆ జట్టు వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. దీంతో పాక్ జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది.ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. భారత జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఇప్పటివరకు టీం ఇండియా ప్రదర్శన చాలా బాగుంది. భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్లను ఓడించి సెమీ-ఫైనల్‌కు చేరుకుంది. మరోవైపు, ఈ టోర్నమెంట్ ఆతిథ్య పాకిస్తాన్‌కు ఏమాత్రం మంచిది కాదు. ఆ జట్టు వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. దీంతో పాక్ జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది.

పాకిస్తాన్ మొదట న్యూజిలాండ్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది. ఈ ఓటమి పాకిస్తాన్‌కు పెద్ద దెబ్బ. ఆ తరువాత, పాకిస్తాన్ కూడా భారత జట్టు నుంచి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. పాకిస్తాన్‌కు ఇది డూ ఆర్ డై మ్యాచ్ అయినప్పటికీ ఈ మ్యాచ్‌లో ఓడిపోయింది. ఆ తర్వాత, పాకిస్తాన్ కనీసం బంగ్లాదేశ్‌పై అయినా గెలుస్తుందని ఆశించింది. కానీ, ఇక్కడ కూడా పాక్ జట్టు ఆశలు అడియాసలయ్యాయి.పాకిస్తాన్ మొదట న్యూజిలాండ్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది. ఈ ఓటమి పాకిస్తాన్‌కు పెద్ద దెబ్బ. ఆ తరువాత, పాకిస్తాన్ కూడా భారత జట్టు నుంచి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. పాకిస్తాన్‌కు ఇది డూ ఆర్ డై మ్యాచ్ అయినప్పటికీ ఈ మ్యాచ్‌లో ఓడిపోయింది. ఆ తర్వాత, పాకిస్తాన్ కనీసం బంగ్లాదేశ్‌పై అయినా గెలుస్తుందని ఆశించింది. కానీ, ఇక్కడ కూడా పాక్ జట్టు ఆశలు అడియాసలయ్యాయి. వర్షం కారణంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు కావడంతో ఇరు జట్లకు చెరొక పాయింట్ లభించింది. అయితే, మెరుగైన నెట్ రన్ రేట్ ఆధారంగా, బంగ్లాదేశ్ మూడవ స్థానంలో నిలిచింది. పాకిస్తాన్ వారి గ్రూప్‌లో చివరి స్థానంలో నిలిచింది. ఈ విధంగా, టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ప్రయాణం ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే, చివరి స్థానంలో కొనసాగకుండా ముగిసింది. వర్షం కారణంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు కావడంతో ఇరు జట్లకు చెరొక పాయింట్ లభించింది. అయితే, మెరుగైన నెట్ రన్ రేట్ ఆధారంగా, బంగ్లాదేశ్ మూడవ స్థానంలో నిలిచింది. పాకిస్తాన్ వారి గ్రూప్‌లో చివరి స్థానంలో నిలిచింది.

ఈ విధంగా, టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ప్రయాణం ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే, చివరి స్థానంలో కొనసాగకుండా ముగిసింది.అదే సమయంలో, పాకిస్తాన్ చివరి స్థానంలో ఉండటం వల్ల ఒక గొప్ప యాదృచ్ఛికం ఏర్పడుతోంది. నిజానికి, 2013 ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా పాకిస్తాన్ జట్టు చివరి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత భారతదేశం టైటిల్ గెలుచుకుంది. ఈసారి కూడా పాకిస్తాన్ తన గ్రూప్‌లో అట్టడుగున ఉంది. కాబట్టి టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకునే అవకాశం ఉంది. అదే సమయంలో, పాకిస్తాన్ చివరి స్థానంలో ఉండటం వల్ల ఒక గొప్ప యాదృచ్ఛికం ఏర్పడుతోంది. నిజానికి, 2013 ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా పాకిస్తాన్ జట్టు చివరి స్థానంలో నిలిచింది.

ఆ తర్వాత భారతదేశం టైటిల్ గెలుచుకుంది. ఈసారి కూడా పాకిస్తాన్ తన గ్రూప్‌లో అట్టడుగున ఉంది. కాబట్టి టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకునే అవకాశం ఉంది.

ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌లలో భారత జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంది. అయితే, జట్టు ముందున్న నిజమైన సవాలు తన చివరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో ఆడాలి. అక్కడ టీం ఇండియాకు నిజమైన పరీక్ష జరుగుతుంది.ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌లలో భారత జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంది. అయితే, జట్టు ముందున్న నిజమైన సవాలు తన చివరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో ఆడాలి. అక్కడ టీం ఇండియాకు నిజమైన పరీక్ష జరుగుతుంది.

RNI TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

శుక్రవారం 28, ఫిబ్రవరి 2025

# రెజీనా స్టైలిష్ లుక్ కుర్రాళ్లలో కాక పుట్టించేలా!



చెన్నై సోయగం రెజీనా సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కొంగొత్తగా కుర్రాళ్లని ఆకర్షిస్తుంటుంది. ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన మార్క్ తప్పనిసరని ప్రూవ్ చేసిన సంద ర్భాలెన్నో. తమిళ సోయగాల్లో తానో స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. బేసిక్ గా కోలీవుడ్ భామలు గ్లామర్ షోకి కొన్ని పరిమితలంటూ మెయింటెన్ చేస్తుంటారు. కానీ రెజీనా మాత్రం ఆ విషయంలో బాలీవుడ్ భామలకే ధీటుగా నిలుస్తుంది. ఆరంభంలో మడికట్టి కూర్చున్నా! కాలక్రమంలో ట్రెండ్ ని ఫాలో అవుతూ డిజైనర్ దుస్తుల్లో ట్రెండ్ నే సృష్టించే స్థాయికి ఎదిగింది. చేతిలో సక్సెస్ లున్నా లేకపోయినా ఇప్పటికీ మార్కెట్ లో బ్రాండ్ గా కొనసాగుతుందంటే?ఆ క్వాలిటీ కూడా ఓ కారణంగా చెప్పొచ్చు. తాజాగా మరో ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా బ్లూ అండ్ వైట్ కాంబినేషన్ లో అమ్మడి స్టైలిష్ లుక్ ఇంట్రెస్టింగ్. అమ్మడు టాప్ టూ బాటమ్ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ మరింత స్టైలిష్ గా తీర్చిదిద్దాయి. నడి నెత్తిన స్పాట్ లైట్..బ్యాక్ గ్రౌండ్ బ్యూటీ ప్రతీది రెజీనా బ్యూటీని ఫోకస్ చేస్తున్నాయి. వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులు నెట్టింట వైరల్ గా మారాయి. వాట్ ఈజ్ యుర్ టైప్ అంటూ ఫోటోని ఉద్దేశించి ఓ క్యాప్షన్ కూడా పోస్ట్ చేసింది. దీంతో కామెంట్ బాక్సులో నెటి జనుల పోస్టులు అంతే ఇంట్రెస్టింగ్ గా కనిపిస్తున్నాయి. లుక్స్ గార్జియస్...సో బ్యూటీఫుల్ అంటూ అమ్మడి అందాన్ని పొగడ్తలతో రెట్టింపు చేసేస్తున్నారు.ఇక రెజీనా సినిమాల సంగతి చూస్తే జయాపజయాలతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది. మరి ఇందులో విజయాలు ఎన్ని అంటే బూతద్దం పెట్టి వెతికినా విజయం కనిపించడదు. కానీ 2024 లో మాత్రం పుల్ బిజీగా ఉంది. గత రెండు సంవత్సరాలకంటే ఎక్కువ సినిమాలే కమిట్ అయింది. అవన్నీ ఆన్ సెట్స్ లో ఉన్నాయి.

# పాకెట్ మనీ కోసం చేసిన పనితో ఇంతవరకూ!



డాక్టర్ కాబోయి సినిమా హీరోయిన్లు అయిన వాళ్లెంతో మంది ఉన్నారు. ఇప్పుడు ఏ హీరోయిన్ ని అడిగినా చాలా మంది హీరోయిన్ల నుంచి ఇదే సమాధానం వస్తుంది. సరదాగా ట్రై చేసి సక్సెస్ అయిన వాళ్లు కొంత మందతే? అదే జీవితం తో ప్రయత్నించి సక్సెస్ అయిన వారు మరికొంత మంది. మరి సీనియర్ నటి త్రిష సరదాగా ట్రై చేసిందా? సీరియస్ గా ట్రై చేసి హీరోయిన్ అయిందా? అంటే అమ్మడు రెండో రకం అంటోంది. అవును ఈ బ్యూటీ సినిమాల్లోకి వచ్చే ఆలోచనే లేదట. ఏదో సరదాగా పాకెట్ మనీ కోసం ప్రయత్నించి పెద్ద హీరోయిన్ అయిపోయింది అన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. క్రిమినల్ సైకాలజీ చదవడం త్రిష డ్రీమ్ అట. స్కూల్లో ఉండగా లాయర్ అవ్వాలను కుందిట. కాలేజీకి వచ్చాక మోడలింగ్ చేయడంతో చిన్న యాడ్ లో నటించే అవకాశం రావడం.. ఆతర్వాత జోడీలో హీరోయిన్ సిమ్రన్ ఫ్రెండ్ పాత్ర అనుకోకుండా రావడంతో సర్లే పాకెట్ మనీకైనా డబ్బులొస్తాయా? స్నేహితురాలిగా నటించిందిట. తొలుత నటించడానికి నాన్న ఒకే చెప్పినా.. మామ్ మాత్రం ఒప్పుకోలేదంది. చివరికి అలక పానుపు ఎక్కితే ఒప్పుకు న్నారుట. ఎలాంటి కష్టం తెలియకుండా పెరిగిన తనకి సినిమా అనేది కష్టం చూపిస్తుందని తల్లి ముందే హెచ్చరించారుట. వాటిని తట్టుకునే శక్తి ఉంటే ట్రై చేయ్ లేకపోతే కంపర్ట్ జోన్ వదిలి వెళ్లొద్దు అని చెప్పిందిట. అలా త్రిష తెరంగేట్రం జరిగింది. అటుపై వర్షంలో ఛాన్స్ అందుకోవడం...అది బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఎంత పెద్ద హీరోయిన్ అయిందో చెప్పాల్సిన పనిలేదు.తమిళ్ పరిశ్రమల్ని కొన్నాళ్ల పాటు ఏలింది. ఇప్పటికీ అదే చరిష్మాతో కొనసాగుతుంది. సీనియర్ హీరోలకు పర్పెక్ట్ ఛాయిస్ గా నిలుస్తుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా హీరోయిన్ స్టేటస్ ని ఆస్వాదిస్తుంది. గతేడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. ప్రస్తుతం ఐదారు సినిమాలతో బిజీగా ఉంది. అవన్నీ సీనియర్ హీరోలకు జోడీగా నటిస్తోన్న చిత్రాలే. అందుకు గాను భారీ పారితోషికం తీసుకుంటుంది. దాదాపు 12 కోట్ల వరకూ ఛార్జ్ చేస్తుం దని ఇప్పటికే కథనాలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. అన్నట్లు నేడు త్రిష పుట్టిన రోజు. ఈ సందర్భంగా అందాల నటికి హ్యాపీ బర్త్ డే. ఈరోజుతో 41 లోకి అడుగు పెట్టింది.

# ఇదంతా పబ్లిసిటీ స్టంటా ఊర్వశి!

విలువైన వస్తువు ఏదైనా పొనంతవరకే జాగ్రత్తగా ఉండాలంటారు. పోయిన తర్వాత దాన్ని తిరిగి పొందడం అన్నది అసాధ్యం. చాలా రేర్ కేసెస్ లోనే అది సాధ్యమవుతుంది తప్ప! అన్నిసార్లు అది సాధ్యంకాదు. ఇక ఫోన్లు..వెలెట్లు పోతే దొరుకుతాయా? అది జరిగే పని కాదు. మరి ఇవన్నీ ఊర్వశి రౌతేలాకి తెలియదం టారా? ఎందుకు తెలియదు..కచ్చితంగా తెలుసు. కానీ ప్రచారం కావాలంటే ఏదో ఒక విషయం మీద నెట్టింట హల్చల్ చేయాలిగా. కోహ్లీ, రోహిత్.. ఆ రోల్స్ సెట్ చేసిన సల్మాన్ సరిగ్గా ఊర్వశి రైతేలా ఇప్పుడదే చేస్తుందని నెటి జనులు ఆడేసుకోవడం మొదలు పెట్టారు. ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్ లో ఫోన్ పోయిందని ట్విటర్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రెండు రోజులకి పోయిన ఫోన్ తిరిగినిచ్చిన వారికి రివార్డు ఇస్తానంటూ మరో ప్రకటన చేసింది. దీంతో అమ్మడు ఇక్కడే దొరికిపోయింది. పోయిన ఫోన్ గురించి ఎందుకింత రచ్చ చేస్తుందని ..ఒక్కసారి గతంలోకి వెళ్లి చూడగా! ఇదంతా పబ్లిసిటీ కోసం చేస్తోన్న డ్రామా అంటూ నెటి జనులు అభిప్రాయపడుతున్నారు. అసలు ఫోన్ పోతే ఇంత సీన్ క్రియేట్ చేయాలా? దొరికితే పోలీసులు తెచ్చిస్తారు? అంతవరకూ ఆగలేదా? ఎందుకిలా ఇన్ స్టాలో టైమ్ వేస్ట్ చేస్తావంటూ మండిపడుతున్నారు. గతంలో ఓ క్రికెటర్ విషయంలో ఇలాగే సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టి అతన్ని డీగ్రేడ్ చేయాలని చూసిందని నెటి జనులు మండిపడు తున్నారు. అతడికి సంబంధం లేని విషయంలో కావాలని లాగి మీడియా దృష్టిలో పడటం కోసం ఇలా చేస్తుందని కొందరు ఆరోపించారు. అప్పుడు కూడా సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు ఎదుర్కకుంది. దీనికి సదరు క్రికెటర్ గట్టిగానే కౌంటర్ ఇచ్చాడు. తాజాగా ఫోన్ పోయిందంటూ చేస్తోన్న ప్రచారం చూస్తుంటే మీడియా అటెన్షన్ కోసమే ఇలాంటి పనులకు పూనుకుందని మండిపడుతున్నారు.



# జక్కన్న కోసం ఈ త్యాగాలు తప్పవు మహేషా..



ఫెయిల్యూర్ అంటే తెలియని టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాజమౌళి ప్రస్తుతం పాన్ వరల్డ్ రేంజ్ లో సూపర్ స్టార్ మహేష్ బాబుతో మూవీ చేయబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా స్క్రిప్ట్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ప్రస్తుతం మూవీ ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై అత్యంత భారీ బడ్జెట్ తో విజువల్ వండర్ గా ఈ చిత్రాన్ని రాజమౌళి తీర్చిదిద్దబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే మూవీలో తన క్యారెక్టర్ కోసం సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రత్యేకంగా సిద్ధమవుతున్నారు. తాజాగా వైరల్ అవుతున్న ఫోటోలలో మహేష్ బాబు లాంగ్ హెయిర్ తో కనిపించడం విశేషం. లుక్ పరంగా కూడా చాలా చేంజ్ చూపించబోతున్నట్లుగా ప్రచారం నడుస్తోంది. ఈ సినిమాలో హాలీవుడ్ యాక్టర్స్ కూడా కీలక పాత్రలలో కనిపించబోతున్నారని సమాచారం. ఇది ఇలా ఉంటే సాధారణంగా మహేష్ ప్రతీ సినిమాకు ముందు లేదా చివరలో ఏదో వెకేషన్ కు వెళ్లడం కామన్. లేదంటే షూటింగ్ కు కాస్త గ్యాప్ వచ్చినా ఒక వారం రోజులు ఫ్యామిలీ తో కలిసి ట్రిప్ కు వెళుతుంటారు.

అయితే రాజమౌళితో సినిమా అంటే హీరోలకు ఎప్పుడు రెస్ట్ దొరుకుతుందో చెప్పడం కష్టం. ఒక్కసారి ఆయనతో సినిమా స్టార్ట్ చేస్తే మాత్రం ప్రమోషన్స్ వరకు హీరోలు మరో పని పెట్టుకోకూడదు. అలాంటిది మహేష్ ఇప్పుడు జక్కన్నతో సినిమా చేస్తున్నాడు కాబట్టి మహేష్ అలాంటివాన్ని పక్కన పెట్టాయాలి. ఆ విషయం మహేష్ కు కూడా ముందే తెలుసు. అందుకే షూటింగ్ కంటే ముందే ఫ్యామిలీ తో ఇప్పటికే ఒక మూడు ట్రిప్పులు వేసేశాడు. ఇక రీసెంట్ గా మరో ట్రిప్ వెళ్లాలని అనుకోగా సడన్ గా క్యాన్సిల్ చేసుకోవాల్సి వచ్చింది. సమ్మర్ హాలిడేస్ లో పిల్లలతో కలిసి ఏదో ఒక కంట్రీకి వెళ్లడం మహేష్ కు అలవాటు కానీ ఇప్పుడు జక్కన్న వర్క్ షాప్ స్టార్ట్ చేయాల్సి ఉందని చెప్పడంతో మహేష్ ప్లాన్స్ అన్ని కూడా క్యాన్సిల్ చేసుకున్నాడు. సాధారణంగా మహేష్ ఏ డైరెక్టర్ తో అయినా సరే ప్రాణం పెట్టి వర్క్ చేస్తాడు.

ఇక రాజమౌళి లాంటి దర్శకుడితో సినిమా చేసే ఛాన్స్ చాలా రేర్ గా దొరుకుతుంది కాబట్టి ఇంకెంతలా వర్క్ చేస్తాడో ఊహించవచ్చు. అందుకే తనకు అలవాటైనా ఫ్యామిలీ వెకేషన్స్ కూడా వదిలేస్తున్నాడు. మరి మహేష్ షూటింగ్ స్టార్ట్ అయ్యాక ఆ ప్రాజెక్టు కోసం ఎంతగా హార్డ్ వర్క్ చేస్తారో చూడాలి. ఇక SSMB 29 అఫీషియల్ అనౌన్స్మెంట్ కోసం సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్న కూడా చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అనౌన్స్మెంట్ ఇంకా రాలేదు. మరి జక్కన్న అఫీషియల్ క్లారిటీ ఎప్పుడు ఇస్తాడో చూడాలి.

Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana. Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505, Rangareddy District/Hyderabad City, Telangana. E-mail: prabhathasuryudunewsdesk@gmail.com RNI: TELTEL12215